యాడ్స్
తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు విస్తరించిన 'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్, లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు: 6281086394 ను సంప్రదించగలరు ఎడిటర్ : చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 202 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 18 ఆగష్టు 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 202 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 SUNDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

## సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్య జీవితం అంకితం చేశారు: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



నెల్లూరు: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ నెల్లూరులో పర్యటించారు. శనివారం ఉదయం అక్షర విద్యాలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనస్వాగతం పలికారు. స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.."సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్యనాయుడు జీవితం అంకితం చేశారు. గ్రామీణ భారతంలో సేవకు ఆయన అంకితమయ్యారు. సమరయోధుల కలలు నేడు సాకారమవుతున్నాయి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ముగిసిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "11వ గ్రాడ్యుయేషన్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రొఫెసర్ కె.గంగాధర రావు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీ విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు మించి మరియు నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత అధునాతన ఇంజనీరింగ్ విభాగాలైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు డాటా సైన్స్ లో ఉన్న పరిశోధనావకాశాలను వివరించారు. ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భవిష్యత్తులో ఈ ప్రపంచం యొక్క ముఖ చిత్రాన్ని సమూలంగా మర్చబోతున్నదని, ఆ రంగం యొక్క ప్రాముఖ్యాన్ని, అందులో రానున్న వేలాది ఉపాధి అవకాశాలను గురించి విశదీకరించారు. బాపట్ల ఇంజనీరింగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లోని సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలు ఇటీవల నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ వారిచే అత్యున్నత ప్రమాణాలుగల విభాగాలుగా గుర్తింపు పొందాయని ప్రకటించారు. భవిష్యత్తులో మిగతా అన్ని విభాగాలు కూడా జాతీయ, అంతర్జాతీయ




స్థాయి ప్రమాణాలను సాధించేందుకు కృషి చేసి, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీని దేశంలోని ప్రఖ్యాత విద్యా సంస్థల సరసన నిలిపేందుకు పరిశ్రమించాలని సలహా ఇచ్చారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కాలం విలువను తెలుసుకొవాలని, ఇతర దుర్వ్యసనాలకు దూరంగ ఉండాలని సలహా ఇచ్చారు. సమయ పాలన ద్వార అసాధ్యమైన ఏ లక్ష్యాన్నైన సాధించగలమని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉపాధి అవకశాలను పొందడం ద్వార వారి తల్లిదండ్రులు గర్వించే విధంగా నడచుకోవాలని ఆశావహం వ్యక్తం చేసారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన స్టేట్ అఫ్ ది ఆర్ట్ పరిశోధనాశాలలు మరియు ఇతర అధునాతన సౌకర్యాలను గురించి వివరించారు.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో భాగంగా ఉద్యోగావకాశాలు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు. వివిధ విభాగాలలో విద్యనభ్యసించి చివరి సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీవిద్యార్థులు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తాము ఉన్నత ప్రమాణాల విద్యనభ్యసించినందుకు ఎంతో సంతోషంగాను మరియు గర్వంగా ఉన్నదని ఈ అవకాశం కల్పించినందుకు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యానికి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఎంతో రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్ , వివిధ విభాగాల డీన్స్ , అసోసియేట్ డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీవిద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రధానితో చంద్రబాబు భేటీ.. అమరావతి, పోలవరంపై చర్చ!

దిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించినట్టు సమాచారం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయనున్నట్లు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## ఏపీలో మరో 7 విమానాశ్రయాల ఏర్పాటే లక్ష్యం

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



దిల్లీ: ఏపీలోని ఏడు విమానాశ్రయాలను 14కు విస్తరించాలనేదే తన లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, కడప విమానాశ్రయాల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులపై సీఎం చంద్రబాబుతో సమీక్ష చేసినట్లు తెలిపారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారని తెలిపారు. దిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు భూమిని గుర్తిస్తే తమ శాఖ తరఫున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లో విమానాశ్రయాల ఏర్పాటుకు గుర్తించినట్టు మంత్రి వివరించారు. ఈ విషయంలో విమానయాన శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ముందుకెళ్తాయన్నారు. విమానాశ్రయాల్లో మౌలికసదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు. పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సీఎంతో చర్చించినట్టు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వాహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌరవిమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు సాగించవచ్చన్నారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది చంద్రబాబు ఆలోచన అని, లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు.

## 'రాజీనామా చేసేంత తప్పు నేను చేయలేదు': సిద్ధరామయ్య



బెంగళూరు: కన్నడ రాజకీయాల్లో కలకలం సృష్టిస్తోన్న 'ముడా' స్కామ్ కేసులో సీఎం సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ అనుమతించడం సంచలనంగా మారింది. దీనిపై సిద్ధూ స్పందించారు. తాను రాజీనామా చేసేంత తప్పేం చేయలేదన్నారు. గవర్నర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, చట్టవ్యతిరేకమని ఆక్షేపించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసేందుకు భాజపా, జేడీఎస్ చేస్తోన్న కుట్ర అని ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. "క్యాబినెట్, పార్టీ అధిష్ఠానం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అంతా నాకు అండగా ఉన్నారు" అని సీఎం మీడియాతో పేర్కొన్నారు. "గవర్నర్ తన సెక్రటరీ ద్వారా రాజ్యాంగ విరుద్ధమైన లేఖను పంపారు. ఈ రాష్ట్రం, కాంగ్రెస్ పార్టీ సిద్ధరామయ్యకు అండగా ఉంది. ఆయన నా సీఎం. ఆయనే సీఎంగా ఉంటారు. అసలు కేసే లేని చోట వివాదం చేస్తున్నారు. దీనిపై మేం న్యాయపరంగా ముందుకు వెళ్తాం. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయంగా పోరాడతాం" అని శివకుమార్ మీడియాతో అన్నారు. (ముడా) కుంభకోణంలో సిద్ధూ సతీమణి పార్వతితో పాటు మరికొందరి ప్రమేయం ఉందని ఆరోపిస్తూ సామాజిక కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముడా భూకేటాయింపుల్లో జరిగిన అవకతవకల్లో పార్వతి హస్తం ఉందని భాజపా ఆరోపణలు చేస్తోంది. దీనిపై గతంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ.. తనకు, తన రాష్ట్రానికి వ్యతిరేకంగా కమలం పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించిన విషయం తెలిసిందే. తమ భూమిని ముడా తీసుకుందన్నారు. తన సతీమణి పరిహారానికి అర్హురాలని అన్నారు. 2014లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆమె పరిహారం కోసం దరఖాస్తు చేసుకుందని గుర్తు చేశారు. అయితే తాను సీఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కుదరదని చెప్పానన్నారు. దాంతో 2021లో మరో దరఖాస్తు చేసుకోగా.. అప్పటి భాజపా ప్రభుత్వం విజయనగరలో భూమి కేటాయించిందని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. గవర్నర్ ఉత్తర్వులను సీఎం లీగల్ టీం కర్ణాటక హైకోర్టులో సవాలు చేయనున్నట్లు తెలుస్తోంది.

## పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధం



ధవళేశ్వరం: పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధమవడం కలకలం సృష్టిస్తోంది. పోలవరం ఎడమ ప్రధాన కాల్వకు సంబంధించిన దస్త్రాలు దగ్ధమయ్యాయి. కార్యాలయంలోని అధికారులే కాల్చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూసేకరణకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం విషయంలో అక్రమాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలంలో సగం కాలిపోయిన దస్త్రాలను ధవళేశ్వరం పోలీసుల స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. కాల్చివేసిన దస్త్రాలను ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివజ్యోతి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేసిన పరిహారానికి సంబంధించిన దస్త్రాలుగా ప్రాథమికంగా నిర్ధరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుమతి తీసుకోకుండానే శుక్రవారం రాత్రి దస్త్రాలను దగ్ధం చేసిన కార్యాలయ సిబ్బందిని అధికారుల బృందం విచారిస్తోంది.

## అమ్మాయిలు-అబ్బాయిలు మాట్లాడుకోవడం వల్లే.. అత్యాచారాలపై దీదీ పాత వ్యాఖ్యలు వైరల్

న్యూఢిల్లీ : జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనలకు దిగారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వంపైనా పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల వేళ అత్యాచారాలపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తాజాగా వైరల్‌గా మారాయి. అమ్మాయిలు, అబ్బాయిలు యథేచ్ఛగా మాట్లాడుకోవడం వల్లే రేప్ కేసులు పెరుగుతున్నాయంటూ నాడు ఆమె వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 2012లో కోల్‌కతాలోని పార్క్ స్ట్రీట్ ప్రాంతంలో ఓ యువతి కదులుతున్న కారులో సామూహిక అత్యాచారానికి గురైంది. ఇది అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై నాడు దీదీ స్పందిస్తూ.. "ఈ కాలంలో అమ్మాయిలు, అబ్బాయిలు స్వేచ్ఛగా మాట్లాడుకోవడం



పెరుగుతోంది. గతంలో అమ్మాయి, అబ్బాయి ఒకరినొకరు చేయి పట్టుకుని కన్పిస్తే వారిని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించేవారు. తల్లిదండ్రులు వారిని మందలించి సరిదిద్దేవారు. కానీ ఇప్పుడు అంతా ఓపెన్ అయిపోయింది. ఓపెన్ మార్కెట్ మాదిరిగా యువతకు అవకాశాలు ఉంటున్నాయి" అని వ్యాఖ్యానించారు.

**కోల్‌కతా ఘటన.. వైద్యుల బదిలీలను ప్రశ్నించిన భాజపా**

ఇది అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో దీదీ తర్వాత వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. తాజాగా కోల్‌కతా హత్యాచార ఘటన వేళ నాటి మమతా బెనర్జీ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి సీఎం హయాంలో న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నారా? అంటూ కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. హత్యాచార ఘటన వేళ రాష్ట్రంలో 42 మంది వైద్యులను ప్రభుత్వం బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. మరోవైపు ఆ దారుణ ఘటనపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. హత్యాచారం చోటుచేసుకున్న ఆర్‌జీ కార్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ వరుసగా రెండో రోజు విచారించింది.

## ఇకనైనా జగన్ వైఖరి మారాలి..

### లేదంటే వైకాపాకి ఈసారి సింగిల్ డిజిట్: నిమ్మల



దిల్లీ: పోలవరం ప్రాజెక్టు విషయంలో వైకాపా విష ప్రచారం చేస్తోందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. డయాఫ్రం వాల్‌పై నివేదిక రాకముందే లేనిపోని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి దిల్లీ వెళ్లిన నిమ్మల.. అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇకనైనా జగన్ వైఖరి మారకుంటే.. సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతారని హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు." పోలవరం డయాఫ్రం వాల్‌పై నివేదిక రాకముందే లేనిపోని అబద్ధాలు చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా వైకాపా నేతలు అవే అబద్ధాలు చెప్పారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించిన వైకాపా నేతలకు ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి.. నిజమని నమ్మించాలన్న భ్రమలో వైకాపా ఉంది" అని నిమ్మల అన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నిజమైన విజేతవు నీవే బంగారం!

క్రీడలే జీవితంగా భావించే వారు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా ఒలింపి క్స్‌లో పతకం సాధించాలని కోరుకొంటారు. పతకం కోసం అహరహం శ్రమిస్తూ సంవ త్సరాల తరబడి సాధన చేస్తూ ఉంటారు.అయితే... గెలుపు, ఓటమితో సంబంధం లేని ఓ సాంకేతిక కారణంతో స్వర్ణపతకం చేజారితే... కనీసం రజత పతకమైనా దక్కకుంటే అంతకుమించిన విషాదం మరొకటి ఉండదు. ప్రస్తుత ప్యారిస్ ఒలింపిక్స్ మహిళల కుస్తీ 50 కిలోల విభాగంలో భారత మల్లయోధురాలు వినేశ్ పోగట్‌కు అదే పరిస్థితి ఎదు రయ్యింది. వంద గ్రాముల అదనపు బరువు కొండంత దురదృష్టాన్ని, గుండెబరువును మిగిల్చింది.ఒలింపిక్స్‌లో పతకం మినహా ప్రపంచ కుస్తీలోని అన్ని రకాల పోటీలలో పతకాలు సాధించిన ఘనత వినేశ్‌కు ఉంది. 49 కిలోలు, 50 కిలోలు, 53 కిలోల విభాగాలలో పాల్గొంటూ చెప్పుకోదగ్గ విజయాలు, ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉంది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్, ప్రపంచ పోటీలలో సైతం స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన వినేశ్‌కు ఒలింపిక్స్ పతకం మాత్రం గత పుష్కరకాలంగా అందని ద్రాక్షలా ఉంటూ వచ్చింది.2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొంటూ గాయంతో వైదొలిగిన వినేశ్ 2020 టోక్యో ఒలింపి క్స్‌లో మాత్రం స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. ఇక 2024 ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి కొద్దిమాసాల ముందు వినేశ్ న్యాయం కోసంముందుగా రోడ్లు, ఆ తరువాత న్యాయస్థానాల మెట్లు ఎక్కి పోరాడాల్సి వచ్చింది.అంతర్జాతీయ కుస్తీ పోటీలలో పాల్గొంటూ, దేశానికి పతకాలతో ఖ్యాతి తెస్తున్న ఏడుగురు మహిళా వస్తాదులపై బీజేపీ మాజీ ఎంపీ, జాతీయ కుస్తీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్, ఆయన పరివారం లైంగిక వేధింపులకు పాల్పడటానికి నిరసనగా భజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ లాంటి దిగ్గజ వస్తాదులతో కలసి వినేశ్ గొప్ప పోరాటమే చేసింది. చివరకు ఢిల్లీ పోలీసుల కాఠిన్యాన్ని రుచి చూడాల్సి వచ్చింది. న్యాయస్థానాల జోక్యంతో బ్రిజ్ భూషణ్ అధ్యక్షపదవిని వీడక తప్పలేదు.మొక్కవోని దీక్షతో, మోకాలి శస్త్ర చికిత్సను సైతం భరించి, పోరాడి ప్యారిస్ ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో పాల్గొనటానికి అర్హత సంపాదించింది. 53 కిలోల విభాగంలో తనకు అవకాశం లేకపోడంతో యాభై కిలోల విభాగంలో పాల్గొనటం కోసం బరువు తగ్గించుకొని మరీ ప్యారిస్‌లో అడుగుపెట్టింది. మహిళా కుస్తీ 50 కిలోల విభాగం పోటీల తొలిరోజున 50 కిలోల బరువుతోనే జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తు చేయడం ద్వారా ఫైనల్లో అడుగు పెట్టింది. వినేశ్ ఫైనల్స్ చేరడంతో బంగారు పతకం ఖాయమనే శతకోటి భారత క్రీడాభిమానులు ఆశ పడ్డారు. కానీ జరిగింది వేరు.అంతర్జాతీయ కుస్తీ సమాఖ్య నిబంధనల ప్రకారం పోటీలు జరిగే ప్రతి రోజూ వివిధ విభాగాలలో పోటీకి దిగే వస్తాదుల బరువును చూసిన తరువాతే పోటీకి అనుమతిస్తారు. అయితే...పోటీల తొలిరోజున 50 కిలోల బరువున్న వినేశ్... స్వర్ణపతం కోసం పోటీపడే రోజున మాత్రం 100 గ్రాముల బరువు అదనంగా ఉండడంతో అనర్హత వేటు వేశారు. బరువును నియంత్రించుకోడం కోసం ఫైనల్‌కు ముందురోజు రాత్రి వినేశ్, ఆమె శిక్షకులు చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు. తెల్లవార్లూ నడకతో, సైక్లింగ్ చేస్తూ, విపరీతమైన వేడితో ఉండే ఆవిరి గదిలో వినేశ్ గడిపింది.చివరకు బరువు తగ్గించుకోవటం కోసం శిరోజాలను సైతం కత్తిరించుకొన్నా ప్రయోజనం లేకపోయింది. వంద గ్రాముల అదనపు బరువు కారణంగా బంగారు పతకం కోసం పోటీ పడే అవకాశాన్ని కోల్పోడంతో పాటు... కనీసం రజత పత కానికి సైతం నోచుకోలేకపోయింది. అదనపు బరువు నిబంధన కారణంగా వినేశ్‌కు బంగారు పతకం పోరులో పాల్గొనే అవకాశాన్ని నిరాకరించడం గుండె కోతను మిగిల్చింది. వినేశ్‌తో పాటు కోట్లాది క్రీడాభి మానులు, యావత్ భారతజాతి తల్లడిల్లిపోయింది.అదనంగా ఉన్న 100 గ్రాముల బరువే తనకు ఒలింపిక్స్ పతకం సాధించే అవకాశం లేకుండా చేయటాన్ని జీర్ణించుకోలేని వినేశ్ అర్ధంతరంగా రిటైర్మెంట్ ప్రకటించింది. వినేశ్‌కు న్యాయం చేయాలంటూ అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి భారత కుస్తీ సమాఖ్య అప్పీలు చేసింది. ఫైనల్ బరిలో దిగకుండానే సర్వం కోల్పోయిన వినేశ్‌కు కనీసం రజత పతకమైనా ఇవ్వాలంటూ మొరపెట్టుకొన్నారు. రజత పతకాలు ఇద్దరికీ ఇచ్చినా ఇబ్బంది రాదని అంటున్నారు.వినేశ్‌కు ప్రధాని, కేంద్ర క్రీడామంత్రిబీ భారత ఒలింపిక్స్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు పలు వురు క్రీడాదిగ్గజాలు, సింధు లాంటి ఒలింపియన్లు అండగా నిలిచారు.ప్రతిభకు, బరువుకు సంబంధం ఏంటని పలు వురు నిపుణులు, ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు.100 గ్రాముల అదనపు బరువుతో ప్రత్యర్థికి జరిగే నష్టమేంటని నిలదీస్తున్నారు. హార్మోనుల అసమతౌల్యత వల్ల మహిళల బరువు తరచూ మారిపోతూ ఉంటుందని, ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని మినహా యింపు ఇవ్వాలంటూ సూచిస్తున్నారు.భారత ఒలింపిక్స్ సంఘం మొరను అంతర్జా తీయ ఒలింపిక్స్ సంఘం ఆలకించినా... ఆలకించ కున్నా, కనీసం రజత పతకం ఇచ్చినా, ఇవ్వకున్నా... నిజమైన విజేతగా కోట్లాది మంది క్రీడాభిమానుల గుండెల్లో వినేశ్ పోగట్ నిలిచిపోతుంది.

# పేదవారికి దుస్తుల పంపిణీ

- భవిష్యత్తులో సేవాతత్పరతతో మరింతమందికి సహాయం
- పరోక్షంగా మమ్మలను వెన్నంటి నడిపిస్తున్నవారి మరెందరో..
- ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : ఉన్నంతలో కొంత పేదలకు సహాయం చేయాలనే దృక్పధంతో రానున్న రోజుల్లో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుకు సాగుతుందని గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల మండలం పడమర పిన్నిబోయినవారిపాలెం కాలువ కట్టపై నివసించే గిరిజన కుటుంబాలకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎందరో అభాగ్యులకు తమ వంతు సహాయం అందించడంతో పాటు కష్ట సమయాల్లో తోడ్పాటుగా నిలిచి, సేవాభావాన్ని మరికొంతమందికి అలవాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి తమ సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని, తాము నిర్వహించే సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా కొంతమంది అయితే పరోక్షంగా మరెందరో తమ సహాయ సహకారాలు అందజేస్తూ వెనకుండి నడిపిస్తున్నారన్నారు. ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కాలవకట్టాల వెంబడి ఉండే గిరిజన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని,రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పారు.తాము నిర్వహించే కార్యక్రమాలకు సహాయ సహకారాలు చేసే ప్రతి ఒక్క సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు తన్నీరు గోపి, బండి శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, యలవల శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు,నరాలశెట్టి నాగరాజు, కొక్కిరాల సతీష్, నూతి శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ బాపట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : విజన్ బాపట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. వికసిత్ ఆంధ్ర కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులకు ఒక రోజు వర్క్ షాప్ శనివారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ప్రజల తలసరి ఆదాయం పెరిగేలా సహజ వనరుల సద్వినియోగంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి పెరుగుదల ఉండాలని, లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా భవిష్యత్తులో ఉత్పత్తి రంగాల ఉత్పాదకత ఉండేలా చూడాలన్నారు. ఇందుకోసం విజన్ బాపట్ల ఉండాలని వివరించారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని వారిలో ఆయన స్ఫూర్తి నింపారు. డెవలప్ ఇండియా మిషన్ లక్ష్యంతో కేంద్ర ముందుకు వెళుతుందన్నారు. జిడిపిలో భారత్ 3.9 ర్యాంక్ తో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉందన్నారు. జిడిపిలో ఆంధ్రప్రదేశ్ 2.19 శాతం ఉ ఒదన్నారు. 2030 నాటికి సుస్థిరాభివృద్ధి, 2047వ సంవత్సరానికి జిడిపి పెరుగుదలతో భారత మూడో స్థానానికి చేరడమే లక్ష్యమన్నారు. ఆహార కొరత ఏర్పడటంతో 1950లో ఆనాటి ప్రభుత్వం, అప్పటి అధికారులు కలిసి పంచవర్ష ప్రణాళికను ప్రవేశపెట్టడంతో భారత్ అభివృద్ధి బాటలోకి వచ్చిందన్నారు. గత అనుభవాలు, భవిష్యత్తు అవసరాలను పరిగణనలోకి తీసుకుని భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా జిడిపి పెరగాలంటే సాంఘిక సంస్థాగత అభివృద్ధికి సదుపాయాలు సమకూర్చాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే సమగ్ర ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళిక చర్యలు ఉండాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఆదాయ వృద్ధి రూ.36,577 కోట్లు ఉ ఒదన్నారు. జిల్లా వ్యవసాయ రంగంలో ఆదాయం 56.09 శాతం కాగా, పరిశ్రమల ఆదాయ 16.10శాతం, ఉండగా సర్వీస్ సెక్టార్లలో ఆదాయం 27.81 శాతం ఉందన్నారు. మొత్తంగా బాపట్ల జిల్లా అభివృద్ధి రేటు 7.59శాతంగా ఉండగా, రాష్ట్రంలో జిల్లా ఉత్పత్తి ఆదాయం 2.81శాతంగా ఉందన్నారు. సంవత్సరంలో వృద్ధిరేటు 15శాతానికి చేరుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార ఉత్పాదకత పెరగాలన్నారు. సాంఘిక సంస్థాగత అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. విద్యా, వైద్యం, తాగునీరు, వసతుల కల్పనతోనే ఆదాయ వనరులు వేగంగా పెరుగుతాయని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఏటా జిల్లా ఆదాయం వృద్ధి 15 శాతానికి చేరుకోవాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఒక వ్యక్తి కి ఏడాది తలసరి ఆదాయం రూ.1,96,853లు ఉందన్నారు. వస్తువుల ఉత్పత్తి, ఉత్పాదకత, వనరులు, అవకాశాలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తే ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన వీరులకు విప్లవ జోహార్లు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : డ్రైవర్ కాలనీలో ఎఐకెయంయస్ రాష్ట్ర నాయకులు మేకల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరులైన కుటుంబాలు బంధుమిత్రులు పాల్గొన్నారు. అనంతరం మేకల ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన గ్రామీణ పేదలు పట్టణ పేదల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి అమరులైన అమరవీరులు మేకల సులోచన, తల తోటి మేరీ, నక్క దేవమ్మ, చింత దీనమ్మ ,చప్పిడి వెంకటమ్మ, గంటా నాంచారమ్మ, తోకల సుబ్బమ్మ, తోకల గోపాలం, తోకల వెంకటేశ్వర్లు, వల్లాలకోటమ్మ, వనపర్తి తులసీరామ్ ,కత్తి నాగమణి, కందుల వార్త మా పాలపర్తి నాగవర్ణ, చప్పిడి నాగన్న, బెంజిమెన్, గౌడ పేరు భూదేవి, దాసరి రజిత, దేవరంపాటి చిట్టిబాబు, చప్పిడి సత్తిబాబు, చప్పిడి నాగన్న, మేక భాస్కరరావు, మేకా దయమ్మ, రాహేలమ్మ, హర్షవర్ధన్, గౌడ పేరు ఏసుదాసు, దాసరి సుబ్బారావు, దాసరి లక్ష్మీ, గౌడ పేరు భూదేవి, గౌడ పేరు కోటేష్, బడుగు సతీష్, మాసిపోగు జాన్ సుందరం, బళ్లారి తులసమ్మ, ఎస్కే జానీ, ఖాతారీ శాంతకుమారి, చిన్న కోటేష్ , గౌడ పేరు రాఘవులు, గౌడ పేరు మరియదాస్, షేక్ బాబు, పిట్ల సోమయ్య, జోగి శ్రీవిద్య, లాలా అహ్మద్, ముంతాజ్, మస్తాన్ వలి, షేక్ అబ్దుల్ షరీఫ్, షేక్ బాజీ ,ఉదయగిరి మస్తానమ్మ ,చింతన నాగేంద్రమ్మ ,దేవరకొండ నాగేశ్వరరావు, కత్తి కృష్ణ ,తదితరులు బాపట్ల ప్రాంత ఉద్యమ బాటలో అమరులైన అమరవీరులకు లాల్ సలాం లు తెలిపి నివాళు లర్పించారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు డిఎస్పీ




రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) ఆగష్టు 17 : సాధారణ బదిలీలో భాగంగా ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 1991 సంవత్సరం సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీస్ శాఖ లోకి ప్రవేశించి పదోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీల్లో భాగంగా ఒంగోలు సబ్ డివిజనల్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, సబ్– డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాల కట్టడి ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల పలు సూచనలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులు పాఠశాలలోని ప్రయోగశాలలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల లోని ప్రయోగశాలలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి సైన్సు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం రాయచోటి నేతాజీ సర్కిల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం సైన్సు ఉపాధ్యాయుడి బాధ్యత అని అన్నారు. అందుకు ప్రయోగశాల సరైన వేదిక అని అన్నారు. విద్యార్థులతో ప్రయోగాలు చేయించడం ద్వారా పాఠ్యాంశాలలోని శాస్త్రీయ భావనలను సులభంగా అర్థం చేయించవచ్చునని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 27 అటల్ టింకరింగ్ ల్యాబ్ లు,17 స్టెమ్ ల్యాబ్ లు,20 పాల్ ల్యాబ్ లు, 5 ఆస్ట్రానమీ ల్యాబ్ లు, 250 సైన్స్ ల్యాబ్ లు ఉన్నాయని అన్నారు. సైన్స్ఉపాధ్యాయులంతా ఈ ల్యాబ్ లను సక్రమంగా నిర్వహించి,ప్రయోగాలు, పరిశీలనలు, విధానాలు మరియు ఫలితాలను రికార్డులలో నమోదు చేయాలన్నారు. ప్రమాదాలు మరియు రసాయన ప్రతిచర్యలను నివారించడానికి భద్రతా మార్గదర్శకాలనుపాటించాలన్నారు.ల్యాబ్‌లో భద్రతా జాగ్రత్త చర్యలను చూపించే చార్ట్‌ను వేలాడదీయాలన్నారు. నిర్వహించడానికి సాధ్యం కానీ ప్రయోగాలను ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లను ఉపయోగించి సిమిలేషన్ ప్రయోగాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక వనరులను ఉపయోగించడం, క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలను కల్పించి శాస్త్ర భావనలను అవగాహన కల్పించాలన్నారు.

# కూటమి ప్రభుత్వానికి గుంటూరు కార్పొరేషన్ అభినందనలు



రాయల్ జర్నలిజం ( గుంటూరు ) ఆగస్టు 17 : మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కె. ఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, రామాంజనేయులు, నసీర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు.

# 6సంవత్సరాల బాలిక పై అత్యాచార యత్నం

రాయల్ జర్నలిజం ( పర్చూరు ) ఆగస్టు 17 : ఒకటో తరగతి చదువుతున్న ఆరు సంవత్సరాల పాపపై అత్యాచార యత్నం జరిగిన సంఘటన మండలంలోని ఓ గ్రామంలో శనివారం వెలుగు చూసింది. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిని అదే గ్రామానికి చెందిన యువకుడు ఎదురింట్లోకి తీసుకెళ్ళి అఘాయిత్యం చేశాడు. పాప కోసం వెతుకుతున్న తల్లి ఎదురింట్లో పాప ఉన్నట్లు గుర్తించి పాపను బయటికి తీసుకొచ్చి విషయం తెలుసుకొని పోలీసులకి ఫిర్యాదు చేయగా యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఉద్యోగాల భర్తీకి పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాము



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : మహిళ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ప్రత్యేక దత్తత ఏజెన్సీ కింద ఎనిమిది ఉద్యోగాలకు, వన్ స్టాప్ సెంటర్ (సఖి) కింద ఏడు ఉద్యోగాలకు శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఇంటర్వ్యూలు జరిగాయి. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూలకు ప్రత్యేక దత్తత ఏజెన్సీ కింద మొత్తం 104 దరఖాస్తులురాగా, 90 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 14 మంది గైర్హాజరయ్యారన్నారు. వన్ స్టాప్ సెంటర్ (సఖి) కింద మొత్తం 69 దరఖాస్తులు రాగా, 57 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, మిగిలిన 12 మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మహిళా సంక్షేమశాఖ పీడీ కె. ఉమా, డీడీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజా దిబోరా, గుంటూరు సీడబ్ల్యూసీ చైర్మన్, సీడబ్ల్యూసీ సభ్యుడు, ఒంగోలు, జేజేబీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడులు



రాయల్ జర్నలిజం ( నాగులపాడు ) ఆగస్టు 17 : మండలం అమ్మనబ్రోలు గ్రామ శివారులలో ఎస్సై బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ. 9, 862 నగదు, ఏడు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బ్రహ్మానాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# వైద్య విద్యార్థుల ఆందోళనకు జనసేన నేత సుజయ్ బాబు మద్దతు



రాయల్ జర్నలిజం ( నెల్లూరు ) ఆగస్టు 17 : కలకత్తా డాక్టర్ పై జరిగిన పాశవిక హత్యాచారాన్ని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జనసేన తరఫున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు, ఆలియా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి



రాయల్ జర్నలిజం ( చిలకలూరి పేట ) ఆగస్టు 17 : విశాఖలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణమూర్తి కోరారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో జాతీయ సమ్మేళనాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మేళనాలు నిర్వహిస్తామని చెప్పారు.

# ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం



రాయల్ జర్నలిజం ( విజయవాడ ఈస్ట్ ) ఆగస్టు 17 : ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన తెలిపారు. పవిత్ర సంగమం వద్ద కృష్ణా, గోదావరిలకు నవ హారతులను ఇచ్చేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం ఆమె పరిశీలించారు. దసరా ఉత్సవాల నాటికి నవ హారతులకు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

# నిరసన కార్యక్రమాలకు మద్దతు



రాయల్ జర్నలిజం ( విజయవాడ సెంట్రల్ ) ఆగస్టు 17 : ఈ నెల 9వ తేదీన కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని, హత్యని ఖండిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# మంచి చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు మా సహకారం తప్పనిసరి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : రాష్ట్ర వ్యాప్తంగా మానవత సేవా సంస్థ వారు అందించుచున్న సేవలు అభినందనీయమం అని కొనియాడారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మానవత సేవా సంస్థ వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గర్ల్స్ హై స్కూల్ నుండి మానవత అధ్యక్షులు ఖాదర్ బాషా,చైర్మన్ అరమాటీ శివగంగి రెడ్డి,గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, కేంద్ర కమిటీ డైరెక్టర్ సభ్యులు సహాదేవ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి,మాజీ. అధ్యక్షులు చింతం వెంకట్రమి రెడ్డి,ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు,ట్రెజరర్ మురళి మోహన్,ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వ్యవస్థాపకులు నిమ్మనపల్లి రామచంద్ర రెడ్డి,మాజీ కడప అధ్యక్షులు సుబ్బారాయుడు,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సుబ్బారెడ్డి లు హాజరైయ్యారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి విద్యార్థులు ఆత్మీయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు. మానవత వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి,మానవత కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు రాంప్రసాద్ రెడ్డి . ఈ ర్యాలీలో మానవత సంస్థ కు సంబంధించిన వాహనాలతో ప్రదర్శనతో పాటు విద్యార్థులచే వారి ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ గాలివీడు రోడ్ నుండి గాంధీ బజార్,నాలుగు రోడ్ల కూడలి,నేతాజీ కూడలి మీదగా బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయం వరకు




కొనసాగింది. నేతాజీ కూడలి దగ్గర మానవహారంగా నిలబడి మానవత సంస్థ సేవలు,సమాజం పట్ల ప్రజలు చూపించాల్సిన ఆదరణ పలు విషయాల పై ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మానవత సమస్యను ఉద్దేశించి పశ్చిమగోదావరి జిల్లా లో ఒక మారుమూలమైన ప్రాంతం అయినటువంటి జంగారెడ్డిగూడెంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు తమ వంతు సహాయంగా సేవ చేయాలన్న సహృదయంతో ఎన్ రామచంద్ర రెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మానవత సంస్థ ద్వారా సేవలు అందజేయడం చాలా హర్షనీయమం అన్నారు. అనారోగ్యం బారిన పడిన వారికి ఆసుపత్రికి చేర్చేందుకు అంబులెన్స్,మృతి చెందిన వారి బాడీని భద్ర పర్చేందుకు బాడి ఫ్రీజర్ బాక్స్,తో పాటు శాంతి రథం ద్వారా సేవలు అందిసన్తూ మానవత సంస్థ దిన దినాభివృద్ది చెందుతుందన్నారు. అవే కాకుండా పర్యావరణాన్ని పెంపొందించేలా మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం తో పాటు విద్యార్థులకు మానవత నైతిక విలువల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించడం వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందజేయడం కూడా చాలా అభినంద దగ్గ విషయం అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న మానవత సంస్థకు తమ వంతు సహాయసహకారాలు అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. దాతలు సహకారం,మానవత కుటుంబ సభ్యులు సమిష్టి కృషితో మానవత సంస్థ సేవలు విస్తృతం చేయడం జరుగుతుందని,మన రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా సేవలను వ్యాపింప చేయడమే తమ సంస్థ యొక్క ఆశయం అని వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. శాంతి ర్యాలీ లో ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభోత్సవం పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందు ముందు కూడా ఎటువంటి లాభాపేక్ష,కుల మత భేదాభిప్రాయాలు లేకుండా అవసరం ఉన్న వారికి మానవత సంస్థ సేవలు అందజేస్తామని వ్యవస్థాపకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు వారి సిబ్బంది, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు వారి సిబ్బంది మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : రాయచోటి పట్టణంలోని తోగటవీధిలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందడంతో రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇంత ఘోర ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో తల్లి రమదేవితో పాటు కుమారుడు ప్రభు మనోహర్, కుమార్తె ఎర్రగుడి యశ్విని మృతి చెందడంతో వారికి మంత్రివర్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని పోలీసు అధికారులకు సూచించారు.

# స్కౌట్స్ సోపాన్ టెస్ట్ క్యాంప్ నిర్వహణ

రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) ఆగస్టు 17 : కొత్తపట్నం మండలం లోని ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి సూచనలతో స్కౌట్స్ మాస్టర్ కొచ్చర్ల రాము, ప్రధానోపాధ్యాయులు చల్ల చెంచు పున్నయ్య స్కౌట్స్ రథం సోపాన్ టెస్ట్ క్యాంప్ నిర్వహించారు. ఈ టెస్ట్ క్యాంపు నందు ఉత్తీర్ణత సాధించిన స్కౌట్ విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీ నాడు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి తన్నీరు బాలాజీ ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య స్కౌట్ మాస్టర్ కొచ్చర్ల రాము స్కౌట్ విద్యార్థులకు రథం సోఫా కి సర్టిఫికెట్లు ప్రధానం చేసినారు. స్కౌట్ కార్యదర్శి తన్నీరు బాలాజీ స్కౌట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, ముఖ్యంగా సేవ దృక్పథం కలిగి ఉండాలని స్కౌట్ విద్యార్థులు టెస్ట్ క్యాంపులో నేర్చుకున్న అన్ని విషయాలను గుర్తించుకొని



అవలంబించాలని అన్నారు. ఈ సర్టిఫికెట్లు ప్రధానంలో పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ విద్యార్థులు పాఠశాలలోని ఆవరణలో మొక్కలు నాటారు.

# చదువుకున్న విద్యార్థుల అభ్యున్నతికి స్వీకారం కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) : జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదని, సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు కూడా తమ వంతు సహకారం అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా లోని సాంఘిక సంక్షేమ వసతి గృహములలో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజికం బాధ్యతతో ముందుకు వచ్చి సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ కోరారు. మంచి వాతావరణంలో అణగారిన వర్గాల పిల్లలకు సంక్షేమ వసతి గృహములలో మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వీకారం కార్యక్రమం ద్వారా ఎవరైనా ఏదైనా సాంఘిక సంక్షేమ వసతి గృహములను దత్తత తీసుకొని విద్యార్థులకు అవసరమైన కిటికీలకు మెష్లు బిగించడం, మరుగుదొడ్లు మరియు బాత్ రూం మరమ్మతులు, తాగునీటి కోసం ఆర్.ఓ. ప్లాంట్ను బిగించడం, భూగర్భ జలాల వినియోగానికి మోటార్లు బిగించడం, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్ల సరఫరా, లైటింగ్ సౌకర్యాలు మెరుగు పరచడం, సాంఘిక సంక్షేమ వసతి గృహములలో పచ్చదనం పెంపొందించడం, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సరఫరా, రన్నింగ్ వాటర్ కనెక్షన్ మొదలైన ప్రాథమిక సౌకర్యాలను అందించవచ్చునని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం భవిష్యత్తు తరం ప్రభావితమవుతుంది, నైతికత తో పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 41 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని, సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, మైన్స్ డీడీ జగన్నాధ రావు, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి అంజన, జిల్లాలోని వివిధ గ్రానైట్ పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు, హెచ్చరీస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాల పోస్టర్ల ఆవిష్కరణ

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలని నాయకులు పిలుపినిచ్చారు. ఈమేరకు శనివారం మంగళగిరి ఏఐటీయూసీ కార్యాలయంలో విశాఖపట్నంలో సెప్టెంబర్ నెల 1, 2, 3 తేదీల్లో జరిగే జాతీయ సమ్మేళనాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులందరికీ భద్రతా బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్నవరపు ప్రభాకర్, కంచర్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీలు వితరణ



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో ఉండే అంగన్వాడి కేంద్రానికి లయన్ విజయకుమారి ఆర్థిక సహాయంతో టేబుల్,కుర్చీలను అందజేయడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి. శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ విజయకుమారి మాట్లాడుతు అంగన్వాడి కేంద్రానికి టేబుల్,కుర్చీలు కావాలని తెలుపగా నా వంతుగా అంగన్వాడి కేంద్రానికి టేబుల్,కుర్చీలను ఇవ్వడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొ ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,ఉపాధ్యక్షులు లయన్ పి.హరీష్ చంద్ర,లయన్ రాంపరమేష్ నిసాద్, వెంకట్ రామ రెడ్డి,అంగన్వాడి టీచర్ నాగసుధ, ఎం.శ్రీదేవి,రెడ్డి రాణి,ఆషావర్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20నుండి24 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

## మునిసిపల్ కమిషనర్ అహ్మద్



రాయల్ జర్నలిజం ( పొన్నూరు ) ఆగస్టు 17 : పురపాలక సంఘంలో ఉన్న 17 సచివాలయాల పరిధిలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ శనివారం మీడియాకు తెలిపారు. ప్రత్యేక కేంద్రాలలో ఆధార్ లో మార్పులు , చేర్పులు, కొత్త కార్డు నమోదు తదితర సర్వీసులు అందించబడునని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని వెల్లడించారు.

# హత్యాచార నింధితులను కఠినంగా శిక్షించాలి

## చిల్లపల్లి శ్రీనివాసరావు




రాయల్ జర్నలిజం ( మంగళగిరి ) ఆగస్టు 17 : కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచార ఘటన బాధాకరమని మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు శనివారం మంగళగిరిలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలని జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. వైద్యుల బందుకు తాము సంఘీభావం తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులచే క్యాండిల్ ర్యాలీ

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : పశ్చిమ బెంగాల్ రాష్ట్రరాజధాని కోల్ కతా నగరంలో వైద్య విద్యార్థిని పై జరిగిన అమానవీయ సంఘటనకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో శనివారం నాడు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, పట్టణ ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నుంచి బంగ్లా వరకు కోల్ కతా నగరంలో మానవ మృగం చేతిలో అసువులు బాసిన వైద్య విద్యార్థిని మౌమిత ఆత్మ శాంతి కోసం నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లోని మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని మౌమిత ను అత్యంత క్రూరంగా చంపడం యావత్ భారతావని ఖండిస్తున్నదని, ఈ దుశ్చర్యకు నిరసనగా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఆమె ఆత్మ శాంతి కోసం



ప్రార్థించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సోషల్ మీడియాలో కొత్త వ్యక్తులు మరియు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సామాజికవేత్తలు, పట్టణ ప్రజలు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, విద్యార్థి సంఘాల ప్రతినిధి వినోద్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# అముల్ డైరీని కొనసాగించాలి పాడిరైతులను కాపాడాలి

- ప్రభుత్వం పాడిరైతులపైన రాజకీయం చేయడం సరికాదు
- అముల్ డైరీని సాగనంపడానికి కంకణం కట్టుకున్న ప్రభుత్వం
- ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి ఈశ్వరయ్య



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) ఆగస్టు 17 : అముల్ డైరీని యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు చిప్పిలి సమీపంలో ఉన్న అముల్ డైరీ ముందు పాడిరైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జి ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల పేరుతో,సచివాలయం సిబ్బంది,వెటర్నరీ డాక్టర్లు కలిసి, వాలంటీర్లతో అముల్ డైరికి పాలు సేకరించారని,అముల్ డైరీ వల్ల పాడి రైతులకు మంచి రెట్లు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చాక అముల్ డైరీని సమస్యల్లోకి నెట్టుతుందని అన్నారు. గత ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు అముల్ డైరీ నుండి పాలు కొనుగోలు చేసేదని,ఈ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు పాలు కొనుగోలు చేయడం మానేసిందని,ఈ నేపథ్యంలో అముల్ డైరీలో సేల్ పడిపోవడంతో యాజమాన్యం పాడి రైతులకు రెట్లు తగ్గించారని, పాలు కొనుగోలు కూడా తగ్గిస్తున్నట్లు డైరీ యాజమాన్యం చెబుతున్నారని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రామానాయుడు మాట్లాడుతూ వైసిపి, టిడిపి రాజకీయ కక్షలకోసం పాడిరైతులను బలిచేస్తున్నారని అన్నారు. కక్షా రాజకీయాల కోసం రైతులను బలిచేయడం సరికాదని, అముల్ డైరీ రైతులకు మంచి రేట్లు ఇస్తుంటే అలాంటి డైరీని దెబ్బతీసి రైతులకు న్యాయం చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అముల్ డైరీని కొనసాగించి రైతులకు అండగ నిలబడుతుందా లేక అముల్ డైరీని మూసి వేసి ప్రైవేట్ డైరీలకు మేలు చేకూరుస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ, సిపిఐ చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి బండి చలపతి, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి,మాధవ్,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువ రైతు మృతి

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 17 : అనారోగ్యంతో యువ రైతు మృతి చెందిన సంఘటన శనివారం రామసముద్ర%శీ% మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు... చెంబకూరు గ్రామ పంచాయతీ దిన్నిమీద ఎగువ హరిజన వాడకి చెందిన గంగప్ప కుమారుడు పక్కి సోముశేఖర్(35) అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. ఇతనికి ఇద్దరు కుమారులు వున్నారని, చిన్న వయస్సులోనే మృతి చెందడంతో మృతుని కుటుంభం వీదిన పడిందన్నారు. పలువురు శేఖర్ భౌతిక ఖాయానికి నివాళులర్పించారు. ప్రభుత్వం స్పందించి అతని కుటుంబానికి ఆర్ధికసాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.శ్రావణమాసం 2వ శనివారం పురస్కరించుకొని రాయచోటీ పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యవనది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు తెలుగుదేశం నాయకుడు మన్నేరు రామాంజనేయులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.ప్రముఖ ఆలయ కమిటీ సభ్యులు వాకా అన్నయ్య, మన్నేరు రామాంజనేయులు వీరికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, సురేంద్ర, బడిశెట్టి రవికుమార్, మంత్రి రెడ్డయ్య, సుగవాసి ఈశ్వర్, యడం సుధీర్, భూపతి, వెంకటేశ్వర్లు,కటారు శివ, మన్నేరు రాజా, మన్నేరు శేఖర్, మన్నేరు శివ, కేసి ప్రసాద్, సివి ప్రసాద్, త్యాగరాజు, ఏనుగుల విశ్వనాథ, పసుపులేటి నాగేంద్ర, రమణ, రవి, పెరికల రెడ్డన్న, అకౌంటెంట్ ప్రసాద్, వేంకటాద్రి, ప్రసాద్, సుగవాసి బాలరామ్, సుగవాసి వంశీ,కళామందిర్ రాజా, బోనంశెట్టి తిమ్మయ్య, సహాదేవా, ముని,అనూన, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు సిహెచ్ సి, పిహెచ్ సి వైద్యులు నిరసన ర్యాలీ

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 17 : ప్రాణం పోసే డాక్టర్ల పై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి ప్రాణం తీయడం దారుణమని అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చెన్నూరు పీ హెచ్ సి, సిహెచ్ సి వైద్యులు ,వైద్య సిబ్బంది శనివారం చెన్నూరులో మానవహారం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు, ఈ సందర్భంగా పిహెచ్ సి వైద్యులు డాక్టర్ బి. చెన్నారెడ్డి మాట్లాడుతూ, కలకత్తాలోని ఓ మెడికల్ కాలేజీ హాస్పిటల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ ను అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని వైద్యులు డిమాండ్ చేశారు, వైద్యుడు ఒక దేవుడు లాంటి వాడని ప్రాణం పోయడమే తప్ప, ప్రాణం తీయని వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక వైద్యుడేనని అలాంటి వైద్యురాలిని అమానుషంగా అత్యాచారం చేసి ప్రాణాలు తీయడం సభ్య సమాజం తలదించుకునే విధంగా చేసిన అలాంటి క్రూరులను, దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించకపోతే ఇలాంటి వారితో మానవ మనుగడకే ప్రమాదకంగా మారే అవకాశం ఎంతైనా ఉందని వారు తెలిపారు, భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సరియైన శిక్షలు అమలు పరచాలని వారు



డిమాండ్ చేశారు. భాదితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని .ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై తొందరగా విచారణ జరిగిపించి,దోషులకు కఠినంగా శిక్షించాలి . వైద్య ఆరోగ్యశాఖ లో పని చేస్తున్న డాక్టర్స్ కి స్టాఫ్ అందరికి ప్రభుత్వం భద్రత కల్పించాలని వారు నిరసన ర్యాలీలో నినాదాలు చేశారు, ఈ కార్యక్రమం లో , డాక్టర్ వంశీ కృష్ణ , డాక్టర్ సాగర కుమారి, డాక్టర్ హరీష్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ శిరీష, డాక్టర్ ఇర్షాద్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ వజిహా , పి హెచ్ సి %ద% సి హెచ్ సి వైద్య సిబ్బంది , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వైభవంగా రెండో శ్రావణ శనివారం గవి తిమ్మరాయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

## గోవింద నామ స్మరణలతో మారుమోగిన ఆలయం

రాయల్ జర్నలిజం (రామసముద్రం ) ఆగస్ట్ 17 : మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరు కొండపై వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గవి తిమ్మరాయస్వామి ఆలయంలో రెండో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కులశేఖర్ బట్టర్ ఉదయమే స్వామివారికి వేదమ%శీ%త్రాలతో ఆలయ శుద్ధి చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి,అభిషేకాలు అర్చనలు చేసి భక్తుల దర్శన భాగ్యం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ రఘుపతి రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు.స్వామిని దర్శించుకున్న భక్తులకు అన్న దానం నిర్వహించారు.కొండ క్రింద వీరమంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన భక్తులు,గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారమోగింది.

**తిమ్మరాయ స్వామి ఆలయానికి తారు రోడ్డు మంజూరు చేయండి**

గవి తిమ్మరాయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్,చైర్మన్ రఘుపతి రెడ్డి భక్తులు మాట్లాడుతూ రామసముద్రం,పుంగనూరు మెయిన్ రోడ్డు నుండి గవి తిమ్మ రాయస్వామి ఆలయం వరకు మార్గం మధ్యలో ఆదర్శ పాఠశాల, కేజీబీ పాఠశాల, కళ్యాణ మండపం తో పాటు ఆలయం ఉ ంది.ఈ ఆలయానికి తారు రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చొరవ చూపి ఎన్నో వేలమంది భక్తులు విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు నిత్యం వస్తూ పోతుంటారు కాబట్టి రోడ్డు వేసి భక్తుల ప్రజల కోరికను నెరవేర్చాలని తెలిపారు.

**శ్రీ శనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**







అలాగే చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వర ఆలయంలో శనిత్రయోదశి రోజున స్వామి వారికి ఉదయమే ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనబాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ డిమాండ్

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 17 : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలోని ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ పై సామూహిక అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, హత్యపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరపాలని.స్థానిక రాయచోటి పట్టణంలో ఉండే ప్రభుత్వ హాస్పిటల్ నందు శనివారం నాడు రాయచోటి పట్టణ కేంద్రంలో డాక్టర్స్ యూనియన్ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుక్కే విశ్వనాథ నాయక్ పాల్గొని సిపిఐ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ మాట్లాడుతూ 78 సంవత్సరాల సుదీర్ఘ భారతావనిలో ఇంకా ఆడబిడ్డలకు రక్షణ లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున యువ వైద్యురాలపై దారుణంగా స్వామికి అత్యాచారం చేసి హత్య చేస్తే కలకత్తా పోలీసులు కేవలం ఒకే ఒక వ్యక్తి పైన కేసు పెట్టి ఆ కేసు పైన రాజకీయ రంగు పులమడానికి అనేక రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజకీయాలతో సంబంధం లేకుండా అలాంటి క్రూర మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమెపై జరిగిన దారుణమైన దాడికి సంబంధించిన విషయాలు పోస్టుమార్టం లో బయటపడ్డాయి ఆమె ముఖం పైన గోడకు వేసి కొట్టడం ఆమె




గొంతు నలిమి చంపారు. ఆమె ప్రైవేట్ భాగాలను జననేంద్రియాలు చిత్రం చేసి గాయాలు ఉన్నట్లు. ఆమె శరీరంలో 150 ఎంఎల్ వీర్యం ఉన్నట్లు గుర్తించి పోస్టుమార్టం రిపోర్ట్ ఇచ్చినప్పటికీ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎందుకు నీల నీడలో వ్యవహరిస్తున్నదో ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని నిందితులను కఠినంగా శిక్షించి.ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లు చేసే న్యాయమైన పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ న్యాయమైన పోరాటంలో నిందితులను కఠినంగా శిక్షించేంతవరకు వీధి పోరాటాలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భయ్యా రెడ్డి డాక్టర్ మహేశ్వర రాజు డాక్టర్ హరిణి డాక్టర్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 19న కొండపేట గ్రామంలో బలరామ పూర్ణిమ మహెూత్సవం



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 17 : అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం( ఇస్కాన్) కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన కుటీరం భక్తులు నిర్వాహకులు వారి సహకారంతో ఈనెల 19వ తేదీన సోమవారం బలరామ పూర్ణిమ మహెూత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఇస్కాన్ భక్తులు నిర్వాహకులు ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పౌర్ణమి నాడు బలరాముడు జన్మించడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కొండపేట గ్రామంలోని రామ మందిరంలో బలరాముడికి ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మంగళ హారతి. ఉదయం5.30 నిమిషముల నుండి7.30 నిమిషముల వరకు జపం నిర్వహిస్తారు. ఉదయం8.30 నిమిషముల నుండి11.15 వరకు భజన కీర్తన కథ ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి బలరామకృష్ణులకు శంకభిషేకం 11.40 నిమిషాల వరకు పుష్పాభిషేకం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి పంచహారతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు మహా ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించనున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి కొండపేట గ్రామంలో బలరామకృష్ణులతో నగర సంకీర్తన భక్తులచే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు జమ్మలమడుగు కడప మైదుకూరు కమలాపురం చెన్నూరు వివిధ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు తరలి రానన్నారు.

# శ్రావణమాసం రెండవ వరం ఆంజనేయ స్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 17 : శ్రావణమాసం రెండవ శనివారం కావడంతో చెన్నూరు మండలంలో ప్రధాన ఆంజనేయ స్వామి ఆలయాలు ఉదయం ఆరు గంటల నుంచి భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు అలంకరణ నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు మండలం బుడ్డాయిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి రోడ్డు పక్కన వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు సంకీర్తన నిర్వహించారు. చిన్న మాసపల్లి జాతీయ రహదారి ప్రక్కన వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతం నిండిపోయింది. చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో శివాలయం కు ఎదురుగా వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆంజనేయ స్వామిని దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు పెన్నా నది అవతలి ఒడ్డున ఆంజనేయ పురం గ్రామంలో వెలసిన పెన్నా ఆంజనేయస్వామి ఆలయంలో



ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కాజీపేట చెన్నూరు మండలాల వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనానికి అనుమతించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి( కోట్ల స్వామి) ఆలయంలో కలిసిన ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయాలు ఎదుట సల్వా పందిర్లు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో ఉదయం నుంచి అరే రామ సంకీర్తన భజనలు నిర్వహిస్తున్నారు.

# సీఎం సొంత జిల్లాలో అన్న క్యాంటీన్లు ఎవరు ప్రారంభించారో తెలుసా, లీడర్ లక్షణాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదుగానే అన్న క్యాంటీన్లు ప్రారంభం అయ్యాయి.సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో, మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి సొంత నియోజకవర్గం పలమనేరులో, వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సొంత నియోజకవర్గం పుంగనూరులో స్థానిక టీడీపీ నాయకులు అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.ముఖ్యంగా కుప్పం పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని ఆ రెండు రాష్ట్రాల ప్రజలు కుప్పంకు ప్రతిరోజు వేలాదిమంది వచ్చి వెళ్తుంటారు. అలాంటి కుప్పంలో ఇప్పుడు అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని పేద ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు చెందిన ప్రజలు కుప్పం నుంచే రైలులో సంచరిస్తుంటారు.కుప్పంలో అన్న క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే టిఫిన్, ఐదు రూపాయలకే మద్యాహ్నం, రాత్రి భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉందని పేద ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో కూడా కుప్పంలో అన్న క్యాంటీన్లు ఉండేవి. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు మొత్తం మూతపడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభం అయ్యాయి.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గం పుంగనూరులో కూడా అన్న క్యాంటీన్ ను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా రామచంద్రా రెడ్డి, వెంకటరమణ రాజు ప్రారంభించారు. పుంగనూరు పరిసర ప్రాంతాల్లో వందలాది గ్రామాలు ఉన్నాయి. కర్ణాటక నుంచి కూడా ప్రతిరోజు చాలామంది రైతులు, కూలీలు వచ్చి వెళుతుంటారు. అలాగే బెంగళూరు- చెన్నై హైవే లో ఉన్న వలమనేరు పట్టణంలో కూడా అన్న క్యాంటిన్ ప్రారంభమైంది.పలమనేరులో అతి పెద్ద టమోటా మార్కెట్ ఉంది. ఇదే టమోటా మార్రెట్ కు ప్రతిరోజు వేలాది మంది రైతులు, కార్మికులు, కూలీలు వచ్చి వెళుతుంటారు. ఇక తమిళనాడు సరిహద్దులోని చిత్తూరు నియోజక వర్గంలో కూడా అన్న క్యాంటిన్ ప్రారంభం అయ్యింది. ఇలా సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులోని అన్ని నియోజక వర్గాల్లో అన్న కాంటీన్లు ప్రారంభించారు. సీఎం చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో అన్న క్యాంటీన్ లను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదుగానే ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆ జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు అంటున్నారు.

# అధికారుల తప్పుకు సారీ చెప్పిన నారా లోకేష్..!



అమరావతి : ఏపీలో ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కీలకంగా మారిన మంత్రి నారా లోకేష్ తనదైన శైలిలో పనిచేస్తూ, చేయిస్తూ కనిపిస్తున్నారు. ప్రభుత్వంలో దాదాపుగా నంబర్ టూగా ఉన్న నారా లోకేష్.చిన్న చిన్న అంశాల విషయంలోనూ చురుగ్గా స్పందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. అంతే కాదు తనవైపు నుంచి తప్పుంటే ఎలాంటి భేషజాలు లేకుండా దాన్ని అంగీకరించేందుకు సైతం సిద్ధంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఎదుటివారికి క్షమాపణలు చెప్పేందుకూ సిద్ధమవుతున్నారు.ఇంతకీ విషయం ఏంటంటే.. ఏపీలో మురుగునీటి సమస్యపై ప్రజాదర్బార్లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీన్ని లోకేష్ సదరు శాఖకు పంపారు. అయితే సమస్య పరిష్కారం కాకుండానే అయినట్లు అధికారులు ఫిర్యాదు దారుకు మెసేజ్ పంపేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన సదరు ఫిర్యాదుదారు తిరిగి లోకేష్ కు ఎక్స్ లో ఈ విషయం తెలిపారు. ఫిర్యాదు చేస్తే పరిష్కారం కాకుండానే అయినట్లు అధికారులు మెసేజ్ పంపినట్లు లోకేష్ ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు.దీనికి మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తన ప్రభుత్వంలో సదరు శాఖ తరపున లోకేష్ ఫిర్యాదు దారుకు క్షమాపణలు చెప్పారు. త్వరలోనే తన టీమ్ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వేగంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.తద్వారా తనవైపు నుంచి తప్పు జరిగిందని అంగీకరించడమే కాకుండా పరిష్కారం చేస్తానని కూడా హామీ ఇవ్వడంతో లోకేష్ మరో మెట్టు పైకి ఎదిగినట్లయింది. గతంలోనూ తమ ప్రభుత్వంలో ముందస్తు నిర్బంధాలు, హౌస్ అరెస్టులు ఉండవని చెప్పాక కూడా పోలీసులు అత్యుత్సాహంతో కమ్యూనిస్టు నేతలను అరెస్టు చేసినప్పుడు కూడా లోకేష్ ఇలాగే వారిని క్షమాపణలు కోరారు.

# డాక్టర్ల దేశవ్యాప్త సమ్మెపై స్పందించిన కేంద్రం-కీలక ప్రకటన..!



న్యూఢిల్లీ : కోల్ కతాలోని ఆర్ జీ కర్ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్ రేప్, హత్య ఘటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా డాక్టర్లు ఆందోళనలు చేపడుతున్నారు. ఇవాళ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు అత్యవసర సేవలు మినహా అన్ని సేవలు బహిష్కరించి ఒక్క రోజు నిరసన చేపట్టారు.దీంతో వివిధ రాష్ట్రాల్లో వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోంది. చాలా రాష్ట్రాల్లో రోగులకు వైద్యం అందక విలవిల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది.దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్న వైద్యులు, వైద్య విద్యార్థులను తిరిగి విధుల్లో చేరాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కోరింది. ఆరోగ్య సంరక్షణ నిపుణుల భద్రత కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని వారికి హామీ ఇచ్చింది.కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల భద్రతకు సంబంధించిన చర్యలను సూచించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని శాఖ ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇందులో భాగస్వాములైన అందరు ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి తమ సూచనలను తెలిపేందుకు ఆహ్వానిస్తామని తెలిపింది.ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఫోర్డా), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఢిల్లీలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు ఢిల్లీలో కేంద్ర ఆరోగ్, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఇవాళ కలిశారు. కోల్కతాలోని ఆర్జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ఆగస్టు 9న ట్రైనీ డాక్టర్పై అత్యాచారం, హత్య ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దేశంలోని డాక్టర్ల భద్రతపై హామీకి పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ ప్రకటన చేసింది.

# జగనన్న ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు, ఆ మాజీ ఎమ్మెల్యేకి రూ. 200 కోట్లు, పరిటాల ఫైర్



అమరావతి : అనంతపురం జిల్లా రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని, ఆయనపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, ఆయన ఈ కేసు నుండి ఏమాత్రం తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.అనంతపురం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పరిటాల సునీత వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సుమారు రూ. 200 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడ్డారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. రాక్రీట్ సంస్థ పేరుతో సుమారు 50 వేల ఇండ్లు నిర్మించాలని, జగనన్న ఇండ్ల నిర్మాణం పేరుతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇసుక, ఇనుము, సిమెంటు దోచేశారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా విశాఖపట్నం, విజయనగరం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, కడప జిల్లా, పల్నాడు జిల్లాలలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సుమారు రూ. 200 కోట్లు పైగా దోచుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు.జగనన్న కాలనీలు, ఇండ్ల నిర్మాణం పేరుతో ఇండ్లు నిర్మించకుండానే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బిల్లులు చేయించుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. ఇండ్ల బేస్మెంట్ నిర్మాణం కోసం రూ. 60,000 లో చెల్లించాల్సి ఉందని పరిటాల సునీత గుర్తు చేశారు. అయితే రాక్రీట్ సంస్థ ఇండ్లు నిర్మించకుండానే కేవలం బేస్మెంట్ నిర్మించుకుని బిల్లులు తీసుకుందని, ఈ స్కామ్ లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హస్తం ఉందని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు.ఇప్పటికే వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పార్థసారథికి ఫిర్యాదు చేశామని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అక్రమాలపై గతంలోనే హౌసింగ్ అధికారులు నివేదిక సిద్ధం చేసి అప్పగి జగన్ ప్రభుత్వానికి ఇచ్చారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియాకు చెప్పారు.అయితే జగన్ ప్రభుత్వంలో పలుకుబడి ఉపయోగించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ విషయం బయటకు రాకుండా అడ్డుకున్నారని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. సుమారు రూ. 200 కోట్ల పైగా దోచుకున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై విజిలెన్స్ విచారణ జరిపించాలని, వైసీపీ మాజీ ఎమ్మెల్యే అక్రమాలు బయటకు తియ్యాలని చంద్రబాబు ప్రభుత్వానికి మనవి

# ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు జారీ



అమరావతి : ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. మొత్తం 12 శాఖలో బదిలీలు చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియను ఈ నెల 31 లోపు పూర్తి చేయాలని నిర్ణయించింది.ప్రజలతో నేరుగా సంబంధాలుండే శాఖల్లో తొలుత బదిలీలు చేపట్టేందుకు సిద్ధమైంది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పాటు రెవెన్యూ, ల్యాండ్స్, సివిల్ సప్లైయ్, గనులు, పంచాయతీ రాజ్ శాఖ, ఇంజినీరింగ్ విభాగాల్లో అధికారులను బదిలీ చేయనుంది. ఐదేళ్లు ఒకే చోట ఉద్యోగం చేస్తున్న వారిని తప్పని సరిగా బదిలీ చేయాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కాగా విద్య, వైద్యం, వ్యవసాయం, వెటర్నరీ, ఎక్సైజ్, ఇతర శాఖల్లో మరికొద్ది రోజుల తర్వాత బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మీ సిస్టర్‌కు ఆర్థిక భద్రతనిచ్చే బహుమతులు ఇవి..



అమరావతి : మన దేశంలో రాఖీ పండుగ చాలా విశిష్టమైనది. అన్నా చెల్లెళ్లు, అక్కడ తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా దీనిని వేడుకగా నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఇంట్లోనూ దీనిని జరుపుకుంటారు.సోదరీమణులు, తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టడం ద్వారా తమ అనుబంధాన్ని చాటి చెబుతారు. అందుకు ప్రతిగా సోదరులు, సోదరీమణులకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. సాధారణంగా గిఫ్ట్ సెట్లు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు బహుమతులుగా ఇవ్వడం చేస్తుంటారు. అయితే ఈసారి కొత్తగా.. వారి భవిష్యత్తుకు భరోసాగా నిలిచేలా బహుమతి ఇస్తే ఎలా ఉంటుంది? ఆలోచించారా? ఇదిగో మీకు అలాంటి ఆప్షన్లకు మీకు పరిచయం చేస్తున్నాం. నగదును ఎప్పుడు బహుమతిగా ఇచ్చినా ఎదుటి వారి కళ్లల్లో ఆనందాన్ని పంచుతుంది. అయితే దీర్ఘకాలంలో వారికి ఆధారంగా నిలిచేలా స్టాక్‌లు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్, ఈటీవీఎఫ్ వంటి ప్రాథమిక పెట్టుబడి ఆప్షన్లను సోదరీమణులకు బహుమతిగా పరిచయం చేయడం ద్వారా.. వారికి మంచి అలవాటు నేర్పడంతో పాటు భవితకు భరోసా చేకూరినట్లు అవుతుంది. అలాంటి ఆప్షన్లను అందిస్తున్నాం.నగదు బహుమతి.. రాఖీ కట్టిన సోదరికి నగదును బహుమతిగా ఇవ్వడం మంచి ఆలోచన. ఇది ఒక క్లాసిక్ బహుమతి, అని చెప్పొచ్చు. ఈ నగదును ఇది ఆమె కోరుకున్న విధంగా ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది.

పెట్టుబడి నిధి.. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలతో ఆమెకు సహాయం చేయడానికి ఆమె పేరు మీద మ్యూచువల్ ఫండ్ లేదా సేవింగ్స్ ఖాతాను ప్రారంభించొచ్చు.

గిఫ్టింగ్ స్టాక్‌లు.. రక్షా బంధన్ సమయంలో గిఫ్టింగ్ స్టాక్‌లు ఆర్థిక సామర్థ్యాన్ని, దీర్ఘకాలిక విలువను అందిస్తాయి. ఇవి ఆలోచనాత్మకంగా ఉంటాయి. భవిష్యత్తుకు భరోసా ఇస్తాయి.

సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు.. మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడి పెట్టడానికి సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు(ఎస్ఐపీలు) క్రమశిక్షణతో కూడిన విధానాన్ని అందిస్తాయి. వీటిని రాఖీ బహుమతిగా మార్చవచ్చు.

బంగారం/వెండి నాణేలు.. విలువైన మెటల్ నాణేలు ఆచరణాత్మక, విలువైన బహుమతిగా ఉంటాయి.

ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. ఇవి శాశ్వతమైన, సురక్షితమైన బహుమతి ఎంపిక. ఇవి పెట్టుబడిపై హామీతో కూడిన రాబడిని అందిస్తాయి. మీ సోదరి ఆర్థిక భద్రత, భవిష్యత్తు ప్రణాళికకు దోహదపడతాయి.

మ్యూచువల్ ఫండ్స్.. ఈ బహుమతి ఆమెను మ్యూచువల్ ఫండ్ వృత్తిపరమైన నిర్వహణ, వైవిధ్యం నుంచి ప్రయోజనం పొందేందుకు అనుమతిస్తుంది, కాలక్రమేణా ఆమె సంపదను వృద్ధి చేస్తుంది.గిఫ్ట్ కార్డ్.. ఆమెకు ఇష్టమైన స్టోర్ లేదా ఆన్‌లైన్ రిటైలర్‌కు సంబంధించిన బహుమతి కార్డ్‌ను బహుమతిగా ఇవ్వొచ్చు.

# అధికార వర్గాన్ని చీల్చేసిన జగన్ !



అమరావతి : ప్రభుత్వం అంటే అధికారవర్గం కూడా. అలాంటి అధికార వర్గాన్ని ఒక్క సారి అధికారం చేపట్టిన జగన్ పూర్తి స్థాయిలో అడ్డగోలుగా చీల్చేశారు. అడ్డగోలు అధికారులకు అందలం ఇచ్చి వారితో ఇంకా అడ్డగోలు పనులు చేయించి ప్రతిపక్ష పార్టీకి శత్రువులుగా మార్చారు.అధికారం పోయిన తర్వాత కూడా వదలకుండా వారికి మద్దతుగా ఉన్నట్లుగా నటిస్తూ.. వారిని బెంగళూరుకు పిలిపించుకుని మాట్లాడి.. ఆ విషయాలనూ లీక్ చేస్తున్నారు. అంటే ఆ అధికారులు మరోసారి తమ ట్రాక్‌లోకి వెళ్లి తమ ఉద్యోగం చేసుకునే చాన్స్ లేకుండా చేస్తున్నారు.అధికార వ్యవస్థలో సివిల్ సర్వీస్ అధికారులే కీలకం. ఐఏఎస్, ఐపీఎస్‌లే పాలనను నడిపిస్తారు. వారిలో తమ వర్గం ఉందని వైసీపీ గొప్పగా చెప్పుకుంటోంది. ఇలాంటి వారికి ఇక కొత్త ప్రభుత్వంలో పోస్టింగులు రావు కదా.. చేసిన తప్పుడు పనులన్నింటికీ శిక్ష అనుభవించాల్సిందే. పైగా వారిపై నిరంతర నిఘా ఉంటుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి పనులు చేసినా ఆ అధికారులు ఘోరమైన తప్పిదం చేసినట్లే.జగన్‌కు ఇలాంటి అవకాశం కల్పించింది ఆ సివిల్ సర్వీస్ అధికారులే. జగన్ ను నమ్ముకుని ఎంత మంది జైలు పాలయ్యారో తెలిసి కూడా తాత్కలిక ప్రయోజనాలు, పోస్టింగులు, అవినీతి సంపాదన కోసం వారు జగన్ చెప్పినట్లుగా చేశారు. పరిస్థితి తేడాగా మారుతుందని తెలిసిన తర్వాత కూడా వెనక్కి తగ్గలేదు. చివరికి ఎన్నికల ఫలితాలకు ముందూ జగన్ కొమ్ము కాశారు. ఓడిపోయిన తర్వాత కూడా వారు బెంగళూరు వెళ్లి జగన్ ను కలిశారంటే.. వారు తమ నెత్తిపై తాము ఎలా చేయి పెట్టుకుంటున్నారో సులువుగా అర్థమవుతుంది. ఈ సివిల్ సర్వీస్ అధికారుల జీవితాలను నాశనం చేయడంలో జగన్ సక్సెస్ అయ్యారు. అధికారవర్గంలో చీలిక తేవడంలో విజయవంతం అయ్యారు.

# 'ఇక మూడో ప్రపంచ యుద్ధమే'.. రష్యా పట్టణాన్ని ఆక్రమించుకున్న యుక్రెయిన్..

న్యూఢిల్లీ : రెండేళ్లకుపైగా సాగుతున్న రష్యా, యుక్రెయిన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర రూపం దాల్చబోతోంది. గురువారం రాత్రి రష్యా భూభాగంలోని సుడ్జా పట్టణాన్ని యుక్రెయిన్ సైన్యం ఆక్రమించుకుందని యుక్రెయిన్ అధ్యక్షుడు వొలిడిమిర్ జెలెన్స్కీ ధృవీకరించారు.సుడ్జా పట్టణం రష్యా సైన్య కార్యకలాపాలకు చాలా కీలకం. రష్యా, యుక్రెయిన్ సరిహద్దుల వద ఉన్న ఈ పట్టణం నుంచే రష్యా సైన్యం యుక్రెయిన్ పై దాడులకు ప్లానింగ్ చేసేది.జెలెన్స్కీ అధికారిక ప్రకటన ప్రకారం.. సుడ్జా పట్టణంలో రష్యాకు చెందిన 82 స్థావారాలను యుక్రెయిన్ ఆక్రమించుకుంది. ఈ కారణంగా యుక్రెయిన్ సైన్యం సుడ్జా పట్టణంలో శాశ్వత స్థావరం ఏర్పాటు చేయబోతోంది. యుద్ధం ఎంత కాలం సాగుతుందో చెప్పలేని పరిస్థితులు ఉండడంతో యుద్ధం కార్యకలాపాలు నిర్వహించేందుకు, అక్కడి ప్రజలకు ఆహార సరఫరా చేసేందుకు స్థావరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటనలో యుక్రెయిన్ ప్రభుత్వం పేర్కొంది.

**యుద్ధంలో కీలక పరిణామం..**

యుక్రెయిన్ సైన్యం ఒక్కసారిగా సుడ్జా పట్టణంపై పెద్ద స్థాయిలో దాడులు చేసింది. వారం రోజులపాట యుక్రెయిన్ కు చెందిన పది వేల మంది సైనికులు ఒక్కసారిగా రష్యా సైన్యంపై విరుచుకుపడడంతో.. రష్యా సైనికులు వెనక్కు తగ్గారు. దాదాపు 100 మంది రష్యా సైనికులను యుక్రెయిన సైన్యం అరెస్టు చేసినట్లు సమాచారం. సుడ్జా పట్టణంలో యుద్ధం తీవ్రం కావడంతో లక్షా 20 వేల మంది పౌరులను వారి నివాసాల నుంచి ఖాళీ చేయించినట్లు రష్యా అధికారులు తెలిపారు. 2022లో ప్రారంభమైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు రష్యా సైన్యం క్రమంగా యుక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించుకుంటూ.. పైచేయి సాధించింది. కానీ ఇప్పుడు యుక్రెయిన్ సైన్యం సుడ్జా పట్టణం ఆక్రమించుకోవడంతో రష్యాకు చాలా పెద్ద నష్టమే జరిగింది.




**యుక్రెయిన్ దాడిపై రష్యా స్పందన**

యుద్ధంలో తాజాగా యుక్రెయిన్ పైచేయి సాధించడంపై రష్యా అధికారులు స్పందించారు. ఈ విజయం యుక్రెయిన్ స్వయంగా సాధించలేదని.. యుక్రెయిన్ వెనుక అమెరికా సహా నాటో కూటమి దేశాలున్నాయని రష్యా ఆరోపణలు చేసింది. పైకి నిరాకరించినా.. నాటో డైరెక్టుగా యుక్రెయిన్ తో కలిసి పోరాడుతోందని.. లేకపోతే తమ సైన్యంపై యుక్రెయిన్ సైనికులు పై చేయి సాధించడం అసాధ్యమని రష్యా అధికారులు మండిపడ్డారు.

**ఇక మూడో ప్రపంచ యుద్ధమే**

రష్యా ఎంపీ మిఖైల్ షెరెమెట్ శుక్రవారం యుక్రెయిన్ యుద్ధ పరిణామాలపై మాట్లాడుతూ.. "పశ్చిమ దేశాల సహాయంతో రష్యాపై యుక్రెయిన్ చేసిన దాడి ప్రపంచ యుద్ధానికి దారితీసింది. ఇప్పటికే పశ్చిమ దేశాల నుంచి యుక్రెయిన్ కు అందుకున్న ఆయుధాలు, సైనిక సహాయం గురించి మాకు తెలుసు. రష్యా భూభాగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నాశనం మవుతోంది. విదేశీయుల సహాయంతో రష్యాపై దాడి చేయడం జరిగింది. దీంతో ఇది మూడో ప్రపంచ యుద్ధానికి ప్రారంభంగా భావించవచ్చు," అని అభిప్రాయపడ్డారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడి.. పలువురు మృతి

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజు రోజుకు మరింత తీవ్రంగా మారుతున్నాయి. తాజాగా శనివారం ఇజ్రాయెల్, దక్షిణ లెబనాన్‌లో వైమానిక దాడి జరిపింది. ఈ ఘటనలో దాదాపు తొమ్మిది మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడుల్లో కొన్ని క్షిపణులు హిజ్బుల్లా ఆయుధ స్థావరాలను తాకినట్లు సమాచారం. లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొన్న దాని ప్రకారం, ఈ దాడులు శనివారం తెల్లవారుజామున జరిగినట్లు తెలుస్తుంది. నబాతిహ్ ప్రాంతంలో జరిగిన దాడిలో ఒక మహిళ, ఆమె ఇద్దరు పిల్లలు, మరో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు, వారిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఇజ్రాయెల్ దాడి చేసిన హిజ్బుల్లా ఆయుధ స్థావరం ఇజ్రాయెల్ సరిహద్దుకు సమీపం నుంచి నుండి 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. గత అక్టోబర్‌లో గాజా స్ట్రిప్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా గ్రూప్, ఇజ్రాయెల్ దళాలు సరిహద్దులో దాదాపు ప్రతిరోజు కాల్పులు జరుపుకుంటున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తులు ఇజ్రాయెల్–హమాస్ మధ్య సంధి చర్చలు జరపడానికి తీవ్రంగా కృషి చేస్తున్న సమయంలో ఇరువర్గాలు దాడులను పెంచడం ద్వారా కాల్పుల విరమణ, బందీల విడుదలపై సంధి చర్చలకు ఆటంకం కలుగుతుందని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# దేవాలయాల్లో వరుస దొంగతనాలు కు పాల్పడుతున్న ముఠా అరెస్ట్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 17 : జిల్లాలోని పలు దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని బాపట్ల జిల్లా ఎస్పి తుషార్ డూడి తెలిపారు. శనివారం వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన కారంపూడి విజయ్ కుమార్, తాడిపత్రి సాయి మరియు బండికట్ల పవన్ కళ్యాణ్ లు గత కొంత కాలంగా వ్యసనాలకు బానిసలుగా మారి చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామం లో గల ఆంజనేయ స్వామి మరియు వినాయక గుడి లలో వెండి ఆభరణములు దొంగిలించడం జరిగింది. భట్టిప్రోలు గ్రామంలో శ్మశానం సమీపంలో గల శ్రీ గుండి పార్వతి అమ్మ వారి గుడిలో దొంగతనతనములో వెండి ఆభరణములు దొంగిలించడం జరిగింది. రేపల్లె మండలం పేటేరు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో శతగోపం,వెండి గిన్నెలుదొంగిలించడం జరిగింది. వేమూరు మండలం చావలి గ్రామంలో నాగ దేవత గుడి హుండీదొంగిలించడం జరిగింది. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి హుండీదొంగిలించడం జరిగింది. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో రామాలయం గుడి హుండీదొంగిలించడం జరిగింది. వేమూరు గ్రామం లో ఆంజనేయ స్వామి గుడి లో ఇత్తడి గిన్నెదొంగిలించడం జరిగింది. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం బొమ్మోడివారి పాలెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి లో వెండి గిన్నె, వెండి నామం దొంగిలించడం జరిగిందని, పల్నాడు జిల్లా నరసరావు పేట లో చర్చి లో హుండీదొంగిలించడం జరిగిందని తెలిపారు. చెరుకుపల్లి మండలం కనగాల గ్రామం లో అమ్మ వారి గుడి లో హుండీ దొంగిలించడం జరిగిందని తెలిపారు. రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాల గురించి ప్రత్యేక దృష్టి సారించిన బాపట్ల జిల్లా ఎస్పి తుషార్ డూడి బాపట్ల సిసిఎస్ పోలీస్ స్టేషన్ డిఎస్పి జగదీష్ నాయక్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, చుండూరు సిఐ శ్రీనివాస రావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాయబ్ రసూల్ సహకారంతో సాంకేతికతను జోడించుకొని సిసి కెమెరాలు పరిశీలించడం మరియు సాంకేతికత ఆధారంగా అత్యంత చాక చక్యంగా పనిచేసి, సరైన నిఘా వ్యవస్థ సమాచారం ద్వారా శనివారం చుండూరు మండలం ఆలపాడు గ్రామ వంతెన వద్ద ముద్దాయిలను మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సిసి కెమెరా 10 మంది పోలీసులతో సమానమని, రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని 100/112 నెంబర్ కు ఫోన్ చేయాలని, ఖరీదైన వాహనాలు ఉపయోగించే వాహనదారులు తమ వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసుకొని మరింత రక్షణ పొందాలని తెలిపారు.




# ఉదయ్‌పూర్‌లో మత ఘర్షణలకు కారణమైన నిందితుడి ఇల్లు కూల్చివేత..



న్యూఢిల్లీ : రాజస్థాన్ ఉదయ్‌పూర్ నగరం అల్లర్లతో అట్టుడుకుతోంది. ఒక ప్రాథమిక పాఠశాలలో 10 తరగతి విద్యార్థి, తన సహవిద్యార్థిపై కత్తితో దాడి చేయడం నగరంలో ఉద్రిక్తలకు దారి తీసింది.దాడి చేసిన బాలుడు మైనారిటీ వర్గాని చెందడం, గాయపడిన బాలుడు మెజారిటీ వర్గానికి చెందడంతో నగరంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. పలు హిందూ సంస్థలు మధుబనిలో ఆందోళన నిర్వహించాయి. ఈ ఘటన తర్వాత మత ఉద్రిక్తల్ని పెంచింది. ఈ ఘటనలో పలు వాహనాలకు ఆందోళనకారులు నిప్పటించడంతో పాటు షాపింగ్ మాల్స్‌పై రాళ్లతో దాడి చేశారు.ఇదిలా ఉంటే, ఉదయ్‌పూర్‌లో దాడికి పాల్పడిన బాలుడి కుటుంబం అక్రమంగా నిర్మించిన ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలుసుకున్న అధికారులు బుల్డోజర్ యాక్షన్ చేపట్టారు. దాడికి పాల్పడిన బాలుడి కుటుంబం ఇల్లు అటవీ భూముల్లో అక్రమంగా నిర్మించినట్లు తేలింది. జిల్లా యంత్రాంగం నిందితుడి కుటుంబానికి చెందిన వస్తువుల్ని తీసుకున్న తర్వాత కూల్చివేత మొదలుపెట్టారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఆపరేషన్ కొనసాగేలా చూసేందుకు ఘటనా స్థలంలో భారీ పోలీస్ బందోబస్తుని మోహరించారు. జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ పలువురు స్థానికులు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది.నిందితుడు శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో తోటి విద్యార్థిపై కత్తితో దాడి చేశాడు. ఇది మధుబన్ ప్రాంతంలో మత ఉద్రిక్తతలకు కారణమైంది. దాడి చేసిన విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అనధికార నిర్మాణాలపై స్థానిక పరిపాలన అధికారులు దృఢమైన వైఖరితో పాటు పబ్లిక్ ఆర్డర్‌కి భంగం కలిగించే ఘటనపై చర్యల్ని హైలెట్ చేస్తోంది. రెండు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల మధ్య నగరంలో పోలీస్ బందోబస్తుని పెంచారు. 144 సెక్షన్ విధించడమే కాకుండా, ఒక రోజు పాటు ఇంటర్నెట్ సేవల్ని నిలిపేశారు.

# అనూహ్యంగా పెరిగిన పొగాకు సాగు కానీ ఆర్థికభారంతోనే కౌలు రైతులు..!

చిలకలూరిపేట (గుంటూరు) : మండల, నియోజకవర్గ స్థాయిలో పొగాకు సాగుకు రెక్కలచ్చాయి. భారీగా బర్లీ పొగాకు సాగు పెరిగింది. పోయిన సంవత్సరం ఈ బర్లీ పొగాకు దిగుబడి, ధర రైతులకు పూర్తిగా అనుకూలంగా ఉండటమే కాకుండా మిర్చికి చివర్లో తెగుళ్ళు పెరిగి, దిగుబడి తగ్గి రేట్లు లేకపోవటం, సంవత్సరం చివర్లో వచ్చిన తుఫాన్ దెబ్బకు మిర్చి పత్తి దిగుబడి లేక పోవటంతో పొగాకుకు డిమాండ్ వచ్చింది.దానికితోడు పోయిన సంవత్సరం చివరిలో తుపాన్ తరువాత డిశంబర్ జనవరి మొదట్లో వేసిన పొగాకుకు మంచి దిగుబడి, రేట్లు రావటంతో ఈ సంవత్సరం ఈ సాగుకు మంచి డిమాండ్ వచ్చింది. దీంతో మండల స్థాయిలో గతంలో ఏ సంవత్సరమూ 500 వందల ఎకరాలు దాటని పొగాకు సాగు సుమారుగా ఈ సంవత్సరం పదిహేను వందలు, రెండువేల (పత్తి, మిర్చి తగ్గి ఆ స్థానంలో ఈ పొగాకుపై ఉత్సాహం చూపుతున్నారు) ఎకరాల్లో సాగు అవుతోందంటున్నారు. వాతావరణం అనుకూలించకపోయినా గాలిపాటుగానైన పొగాకు పండుతుందని రైతులు అంటున్నారు. పురుగుమందులు, తెగుళ్ళ మందులు సిఫారసు మేరకు మాత్రమే వాడాల్సి ఉంటుందంటున్నారు.పోయిన సంవత్సరం ఎకరాకు 16, 18 క్వింటాలు దిగుబడి వచ్చింది. ఇహ రేట్లు కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా బర్లీ పొగాకు కిలో రూ.160, రూ.180 వరకు విక్రయాలు జరిగాయి. ఇదే అదనుగా ఈ సంవత్సరం భూయజమానులు కౌలు, బ్యారన్ లీజులకు ఒక్క సారిగా రెక్క లచ్చి ధరలు పెరిగాయి. ప్రస్తుతానికి ఒక ఎకరాకు 30 నుంచి 35 వేల రూపాయల దాకా పలుకుతున్నాయి.పైగా మరో పంట వేసే అవకాశం ముందదు. ప్రత్యేకంగా పొగాకు కోసం ఈ పొలాలను అలాగే ఖాళీగా వదిలేస్తామంటున్నారు. దీంతో సాగు చేసే రైతులలో పెట్టుబడి, వ్యవసాయ ఖర్చులు పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




గత యాడాది ఖర్చులతో పోల్చుకుంటే,ఈ సంవత్సరం కౌలు సుమారుగా 20, 25 గా ఉండే కౌలు 30, 35 వేలకు పెరిగింది.కౌలు రైతులకు పోయిన సంవత్సరం రేటు కంటే కాస్త ఊరటగా ఉంటుందంటున్నారు. ఈ పంట సుమారుగా 120 నుంచి 140 రోజులు వరకు ఉంటుంది. పంట వేసిన 60 రోజుల తరువాత మొదటి కోతగా అడుగులు కోస్తారు. ఆ తరువాత ప్రతి 15, 20 రోజుల కొకసారి 3, 4 కోతలు కోస్తారు. సుమారుగా ఎకరాకు 15, 17 క్వింటాలు దిగుబడి వస్తోందంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ప్రత్యేకంగా పొగాకు రైతులకు బ్యాంకులో అధికారులతో రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని, కౌలు రైతులకు ప్రభుత్వపరంగా వచ్చే రుణాలు, బీమా, పెట్టుబడులు ఇతర ప్రయోజనాలను వారికే నేరుగా అందే విధంగా చర్యలు తీసుకోవాలంటున్నారు. అదే విధంగా పొగాకు పంటకు సంబంధించిన దిగుబళ్ళు, వ్యవసాయము, చీడ పీడల, తెగుళ్ల నివారణ, తదితర అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# మాట నిలబెట్టుకున్న చంద్రబాబు.. ఇంత మార్పు..!



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన మాటలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా తన మాటలలో చాలా మార్పు వచ్చిందని కూడా చెప్పవచ్చు.గతంలో ఇచ్చిన మాట తప్పుతారు చంద్రబాబు అనే మాటని ఇప్పుడు మార్చేశారు. అందుకు ఉదాహరణగా తాజాగా గుడివాడ పర్యటనలో భాగంగా ఒక ఆటో డ్రైవర్తో సైతం ముచ్చటించారు. చంద్రబాబు ఆయన కష్టాలను కూడా తెలుసుకొని అవి తీరాలంటే ఏం చేయాలి అని కూడా అడిగారట.అయితే ఆటో డ్రైవర్ చెప్పిన విషయాన్ని విని ఒక హామీ కూడా ఇవ్వడం జరిగింది.. అయితే రాజకీయ నాయకులు అంటే హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చరని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ చంద్రబాబు ఆటో డ్రైవర్ ని కూడా వదలకుండా హామీని సైతం నిలబెట్టినట్లుగా తెలుస్తోంది. కృష్ణ జిల్లాలోని గుడివాడలో రామబ్రహ్మం పార్కుల అన్న క్యాంటీన్ ని రెండు రోజుల క్రితం ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఒక ఆటో డ్రైవర్ రేమల్లి రజినీకాంత్ తో చంద్రబాబు మాట్లాడడం జరిగింది.ఆటో నడుపుతూ తన ఇద్దరు పిల్లలను ఉన్నత విద్యను చదివిస్తున్నానని తెలియజేశారు. తన కొడుకు రవితేజ ఇంగ్లీషులో మాట్లాడుతూ తాను ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నానని తన చెల్లి బిడియస్ చదువుకు అడ్డంగా ఉన్నదంటు తెలిపారట. ఇలాంటి సమయంలో చంద్రబాబు రజనీకాంత్ కు సైతం ఒక హామీ ఇచ్చారట. తన ఆటోను విద్యుత్ వర్షన్ లో మార్చుకో అని అందుకు ఎంత ఖర్చు అవుతుందని అడగగా నాలుగు లక్షల వరకు అవుతుందన్నారట.. కానీ సాధారణ ఆటోను విద్యుత్ ఆటోగా మార్చే అవకాశాలు లేవని తెలియడంతో.. వెంటనే రజినీకాంత్ కు నాలుగు లక్షల రూపాయల ఆటోని కొనివ్వాలంటూ చంద్రబాబు ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో అలా జారీ చేసిన 48 గంటలలోనే కొత్త విద్యుత్ ఆటోను అధికారులు అందించారు. దీంతో చాలామంది నేతలు కార్యకర్తలు కూడా 2024 ఎన్నికలలో చంద్రబాబు చాలా మారిపోయారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# వైద్య విద్యార్థిని మౌమిత దేబనాథ్ హత్యాచార ఘటనపై వైద్యుల నిరసన




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 16 : ఈ నెల 9 వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని మౌమిత దేబనాథ్ డ్యూటీలో ఉన్న సమయంలో కొంత మంది అగంతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే ఉరి తీయాలని ప్రముఖ వైద్యులు భయా రెడ్డి,లక్ష్మీ ప్రసాద్,మహేశ్వర రాజు,భాస్కర్ రెడ్డి,హరిణి తదితరుల ఆధ్వర్యంలో ప్రవేటు వైద్యులు,ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేశారు.వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటనను ఖండిస్తూ శనివారం వారు రాయచోటి ఏరియా ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని,78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దిశా, నిర్భయ,ఫోక్సో లాంటి ఎన్నో చట్టాలు వచ్చినప్పటికీ మహిళలకు ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు.తల్లి జన్మనిస్తే డాక్టర్లు పునఃర్జన్మనిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరవడం చాలా బాధాకరమన్నారు.ఆగస్టు 9 వ తేదీన వైద్య విద్యార్థి మౌమిత దేబనాథ్ పై అత్యాచారం జరిగిన ఇంతవరకు నిందితులను ఎందుకు ఉరి తీయలేదో కేంద్ర ప్రభుత్వం చెప్పాలని వారు ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అత్యాచారాలకు పాల్పడుతున్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో నిందితులు బయటకు వచ్చి దర్జాగా తిరుగుతున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు,మహిళలకు మాత్రం న్యాయం జరగడం లేదని ఆవేదన చెందారు.విద్యార్థులపై,మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వారికి ఎంత పెద్ద అండదండలు ఉన్న పోలీసులు వాటిని లెక్కచేయకుండా కారణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అత్యాచారం చేసిన నిందితులకు మహిళల జోలికి వెళితే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐకి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థిని పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

## మద్యం మత్తులో పడద్దండి : యువకులకు హెచ్చరించిన ముదివేడు ఎస్ ఐ దిలీప్ కుమార్



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) ఆగస్టు 17 : మండలంలోని ఆటో డ్రైవర్లకు ముదివేడు ఎస్ ఐ దిలీప్ శనివారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ ఐ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ,ఆటో పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణం చేయద్దండి.పరిమితి మించి ఉంటే తనికీలలో భాగంగా చాలానాలు విధించడం జరుగుతుంది.అలాగే విద్యార్థులు త్రిబుల్ రైడింగ్ ,మద్యం మత్తులో, ద్విచక్ర వాహనాల డ్రైవ్ చేస్తే కేసులు పెడతామనితెలిపారు.ముక్యంగా మైనర్ పిల్లలు కు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులు మీడియా ముకంగా తెలియచేశారు.అలాగే మీకు తెలిసి అవాంఛనీయ సంఘటనలు జరిగితే మాకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు తెలియచేశారు.మండలం లో ఎక్కడైనా గంజాయి,నాటుసారా, ప్యాకాట ,ఇలాంటివి ఉంటే ఇప్పుడే మానుకోవాలని తెలియచేశారు. మాకు తెలిస్తే కేసులుకట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ గజేంద్ర కానిస్టేబుల్ శ్రీనివాసులు, ప్రేమకుమార్,వెంకటరమణ,సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పై విద్యార్థులకు అవగాహన



రాయల్ జర్నలియం (కే.వి పల్లి) ఆగష్టు 16 : మండలంలోని గర్నిమిట్ట పి. హెచ్.సి. పరిధిలోని వగల్ల గ్రామంలో ఉన్న కస్తూరిభా గురుకుల పాఠశాల విద్యార్థులుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ముజీబ్, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం లు డాక్టర్ రేష్మ పర్యవేక్షణ లో దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు మలేరియా, పైలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు జ్వరాలు పై విద్యార్థులుకు అవగాహన కల్పించారు. ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్ గా గుర్తింతించినది. తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. నివారణా చర్యలు: 1.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం. 2.చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. 3. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. 4. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. 5.నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. 6. ధోమతెరలు వాడాలి. 7. కిటికీలకు మెష్ కొట్టించాలి. 8. ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. 9. ప్రతీ రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసివేయాలి. 10. కాలువలలో చెత్తవీయరాదు. గర్భవతులు, బాలింతలు, పది సంవత్సరాలు లోపు పిల్లలు, అరవై సంవత్సరాలు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ కనుక ఈ వర్గానికి చెందిన వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ధోమలపై దండయాత్ర విజయవంతం అవుతుంది అన్నారుగాలి ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు క్షయ వ్యాధి లక్షణాలు, దేనివలన క్షయ వ్యాధి వస్తుంది, ఎలా ఒకరి నుండి మరొకరికి వ్యాపించడం జరుగుతుంది, వ్యాధి నిర్ధారణ ఎలా, ఎక్కడ చేస్తారు, వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఇస్తారు, వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాలు గురించి వివరించారు. నీరు ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, డిసెంట్రీ వ్యాధులు పై అవగాహన కల్పించారు. అనంతరం చేతుల శుభ్రత లోని 6 దశలు చేసి చూపించి విద్యార్థులు చేత చేయించారు. ఈకార్యక్రమంలో కే. జి.బి.వి.ప్రత్యేక అధికారి శ్రావణి,ఏ. ఎన్. ఎమ్.అలేఖ్య, ఆశాకార్యకర్తలు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# BJP counts losses in shaky south despite PM Modi's unparalleled campaign blitz

On a sultry day in the middle of March, Prime Minister Narendra Modi had hopped from Kerala, Tamil Nadu and Telangana addressing poll rallies as part of an unparalleled campaign blitz in the south.The mission was aimed at improving the BJP's numbers in the south, which had largely ignored the party even in 2019 when it crossed the 300 mark in the Lok Sabha. The BJP had then drawn a blank across the region, barring Karnataka where it won 25 of 28 seats and Telangana where it bagged four of 17.However, neither Modi nor the BJP was willing to sit back and leave the south to tradition, Dravidian politics and the progressive outlook that helped the region shun the Sangh parivar.Kickstarting his Kerala campaign from the Pathanamthitta Lok Sabha constituency where the BJP fielded Anil K. Antony, son of Congress stalwart and former defence minister A.K. Antony, Modi had proclaimed that the Left-ruled state would give the party "double digits".Recently Amit Shah predicted a big win in the south, especially in Tamil Nadu, Kerala and Andhra



Pradesh - where the party didn't win a single seat in 2019 - and an improved performance in Karnataka and Telangana.That the south, barring Karnataka, has never been saffron-friendly has come to haunt the BJP which seeks to better the 2019 tally of 29 of 131 seats from the region. But the BJP is likely to lose a number of seats in Karnataka where the ruling Congress appears to have made decent gains.A pre-poll survey by eedina.com, a little-known Kannada news portal, that made a stunning prediction of the Congress winning 132-140 seats in last year's Assembly polls when it won 136 seats, has made another startling assessment.According to its survey, the Congress stands to win 13-18 of the 28 Lok Sabha seats, while the BJP-JDS combine could win 10-13 seats. If this turns out to be right, it means a huge loss for the BJP. Telangana chief minister A. Revanth Reddy predicted a huge slump for the BJP. "They will get hardly 12-13 seats in the south. The remaining seats will go to INDIA."The BJP did everything in its power to open its account in Kerala, which has become a prestige issue for the Prime Minister who predicted a double-digit gain this time. The party unleashed all it could in Thiruvananthapuram and Thrissur - the two segments with considerable Hindu population.Minister of state for electronics and skill development Rajeev Chandrashekar was fielded against Shashi Tharoor in Thiruvananthapuram, while actor and former Rajya Sabha member Suresh Gopi contested from Thrissur.A confident Tharoor, who is eyeing a fourth consecutive term, was sure that the Congress and its allies would win all 20 seats in Kerala, 39 in Tamil Nadu and the lone seat in Puducherry.Noted academic and socio-political commentator M.N. Karassery didn't sound upbeat on the BJP's prospects in Kerala."They are counting on Thiruvananthapuram, Pathanamthitta and Thrissur. But I don't see them winning any. People don't even know Rajeev Chandrashekar in Thiruvananthapuram, while Tharoor is a three-time MP who has done well and is an accomplished literary figure. There is no chance for Anil in Pathanamthitta, while Gopi has reduced his own stature by clownish behaviour without realising the difference between cinema and politics," he told this newspaper.The BJP is likely to do better than four seats in Telangana and gain a few in Andhra Pradesh where it is in alliance with the Telugu Desam Party and the Jana Sena Party, apart from Karnataka. The ruling YSR Congress that won 22 of 25 seats in Andhra Pradesh in 2019 is faced with a tough challenge from the NDA that's likely to do better than the three won by the TDP last time.For now, the BJP is still that north Indian party for most southerners who see red in saffron.

# Why Eating Common Quail Meat Can Cost You Your Life



There are many beautiful birds on earth. But do you know some of them are very dangerous? One such bird looks harmless at first sight but is very dangerous.All must have seen it often seen on the parapets and balconies of your homes. Can you guess the bird? It is none other than a quail. It is found in many places in India and around the world. But among these, one species is considered quite poisonous. It is called the common quail.The common quail is a type of wild bird that lives on the ground. They cannot fly for very long distances and live in nests. Their meat is considered to be very tasty, which is why people like to hunt them. These birds are mostly seen in all of Europe, North Africa, and West Asia. Although this bird looks innocent, it is said to be very poisonous and harmful.According to the reports, since ancient times, people have been consuming quail, but its consumption is considered to be very harmful to health. Its subspecies (Coturnix coturnix) is said to be very poisonous to humans. Actually, during winter migration, quail like to eat certain plants, which are said to be poisonous. This poison remains in their body and if it reaches a human body, it can make one sick.According to scientists, there is a risk of rhabdomyolysis due to this poison. It is a condition that causes muscles to break down and further leads to muscle death which causes unbearable pain. There are also symptoms like vomiting and nausea, which can sometimes lead to kidney failure. This could even prove to be fatal at times. This poison dissolves in body fat and can be fatal. A few days ago, a piece of news came into the limelight where the common quail poison spread to a 12-year-old child, and after staying in the ICU for 8 days, he somehow managed to survive.

# Ex-Bihar Deputy Chief Minister Sushil Kumar Modi dies, was diagnosed with cancer

Former Bihar Deputy Chief Minister and senior BJP leader Sushil Kumar Modi passed away at the age of 72 on Monday. Sushil Kumar Modi hadin April this year revealed that he was suffering from cancerand that he would not contest the 2024 Lok Sabha elections due to his health condition.The mortal remains of the former Rajya Sabha MP will be brought to his residence in Patna's Rajendra Nagar area tomorrow (May 14) and last rites will be performed later in the day.Several BJP leaders, including the incumbent Bihar deputy chief ministers Samrat Chaudhary and Vijay Kumar Sinha, expressed grief and extended their condolences to Sushil Kumar Modi's bereaved family."Heartfelt tribute to former Deputy Chief Minister of Bihar and former Rajya Sabha MP Shri Sushil Kumar Modi ji on his demise. This is an irreparable loss for Bihar BJP. Om Shanti Shanti," Samrat Choudhary posted on X."Sushil Modi ji is no more among us. This is an irreparable loss for the entire BJP family as well as workers like me. He will always be remembered for his organisation skills, administrative understanding and his deep knowledge on social political issues. May God grant eternal peace to the departed soul and give strength to the family in this hour of grief," Vijay Kumar Sinha tweeted.Rashtriya Janata Dal (RJD) leader Tejashwi Yadav also extended his condolences on X and said, "I am extremely saddened to hear the news of the untimely demise of the former Deputy Chief Minister of Bihar, our guardian, struggling and hardworking leader respected Shri Sushil Kumar Modi ji. May God grant a place to the departed soul in his lotus feet and provide strength to the family and well-wishers in this hour of grief. Om Shanti Om".Born on January 5, 1952, Sushil Kumar Modi began his political journey as a student activist at Patna University, where he served as the general secretary of the Students' Union in 1973.Over his three-decade-long political career, Sushil Modi held various positions, including MLA, MLC, and member of Lok Sabha and Rajya Sabha. He served as the Deputy Chief Minis-



ter of Bihar from 2005 to 2013 and again from 2017 to 2020.The veteran politician was elected as an MLA for the first time in 1990 from the Patna Central constituency. He also served as the leader of the opposition in the state assembly from 1996 to 2004.In 2004, Sushil Modi transitioned to national politics by winning a seat in the Lok Sabha from Bhagalpur. However, in 2005, he stepped down from his Lok Sabha post to join the legislative council and assume the role of Deputy Chief Minister of Bihar.

# Eying for third term, PM Modi files nomination from Varanasi

In a significant political journey, Prime Minister Narendra Modi on Tuesday (May 14) filed his nomination from Varanasi for the Lok Sabha elections 2024, seeking a third term from the historic constituency.The nomination filing followed a grand roadshow the day before, covering a 6-km stretch, where PM Modi pledged to usher in more development for the city if re-elected.Pandit Ganeshwar Shastri, Baijnath Patel, Lalchand Kushwaha, Sanjay Sonkar are the four proposers of PM Modi for Varanasi Lok Sabha nomination.Expressing his emotions and gratitude, PM Modi had said, "I am overwhelmed and emotional! I did not even realize how 10 years passed under the shade of your affection. I had said that Maa Ganga had called me. Aaj Maa Ganga ne mujhe god le liya hai (today Maa Ganga has adopted me)."In 2014, Varanasi had witnessed a historic



clash when PM Modi contested against AAP chief Arvind Kejriwal, solidified its position as a BJP stronghold with PM Modi's resounding victory, securing over 3 lakh votes. The constituency, comprising five assembly seats, has been a battleground for the BJP and Congress over the years.With a demographic makeup of 75% Hindus, 20% Muslims, and 5% other religions, Varanasi has remained a crucial political arena. The urban-rural divide, with 65% urban and 35% rural population, adds complexity to its political landscape.Reflecting on his past terms and outlining future plans, PM Modi said, "During the period of the Congress and INDI alliance, this city of spirituality and faith was always neglected, but we are working day and night with the resolution of building a divine and grand Kashi.""As a servant of the people, it has always been my endeavor to make the lives of the people of Kashi easier. I am confident that a developed Varanasi will make an invaluable contribution to fulfilling the resolution of a developed India along with a developed Uttar Pradesh," he added.Asserting his commitment to the city and its heritage, PM Modi concluded, "With the blessings of Baba Vishwanath, I will always remain dedicated to the service of his Kashi. Jai Baba Vishwanath!"

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# సాయి పల్లవికి నిజంగా అన్యాయం జరిగిందా?



సౌత్ ఇండియాలో మోస్ట్ టాలెంటెడ్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న నటి సాయి పల్లవి. ప్రేమమ్ సినిమాతో మలయాళంలో నటిగా కెరియర్ ప్రారంభించింది. ఫిదా సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో సాయి పల్లవి వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుసగా ఆమెకి అవకాశాలు వచ్చాయి. అయితే సాయి పల్లవి సెలక్టివ్ గా మూవీస్ చేస్తూ వస్తోంది.ఆమె డాన్స్ టాలెంట్ కి యూత్ బాగా కనెక్ట్ అయిపోయారు. సాయి పల్లవి సినిమాలో ఉందంటే కచ్చితంగా అదిరిపోయే డాన్స్ నెంబర్ ఉండాలని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఆమె చేసిన సినిమాలు చూసుకుంటే అన్ని పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలే కనిపిస్తాయి. దీనిని బట్టి కథతో పాటు క్యారెక్టర్స్ కి ఆమె ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్ధం చేసుకోవచ్చు. స్టార్ హీరోలతో కేవలం సాంగ్స్ కి పరిమితం అయ్యే పాత్రల కంటే చిన్న సినిమాలలో ప్రతి ఒక్కరి మనసుకి చేరువ అయ్యే క్యారెక్టర్స్ చేయాలనేది సాయి పల్లవి కోరిక.తాజాగా 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డులలో సాయి పల్లవికి అన్యాయం జరిగిందనే మాట ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తోంది. ఆమె 2022లో గార్గి సినిమాలో నటించింది. ఈ మూవీని చాలా మంది సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ చూడటానికే చూశారంటే అతిశయోక్తి కాదు. ఓటీటీలో రిలీజ్ అయిన ఈ తమిళ్ మూవీకి మంచి ఆదరణ లభించింది. అత్యాచార ఆరోపణలతో అరెస్ట్ అయిన తండ్రిని విడిపించడం కోసం కూతురు చేసిన పోరాటంగా ఈ మూవీ కథ ఉంటుంది.తండ్రి ఎలాంటి తప్పు చేయదని నమ్మిన కూతురు అతన్ని బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలో తన తండ్రి నిజంగానే అత్యాచారం చేసాడని తెలిస్తే కూతురుగా ఆమె మానసిక క్షోభ ఎలా ఉంటుందనేది గార్గి సినిమాలో చాలా హృద్యంగా చూపించారు. సాయి పల్లవి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో మెప్పించింది. ఈ సినిమాలో ఆమె నటనకి కచ్చితంగా నేషనల్ అవార్డు రావాలని, కానీ అన్యాయం చేశారని ఆమె అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.సాయి పల్లవికి నేషనల్ అవార్డుల పరంగా ప్రతిసారి అన్యాయం జరుగుతుందని ఫ్యాన్స్ ట్విట్టర్ లో పోస్టులు పెడుతున్నారు. 2021లో శ్యామ్ సింగరాయ్ సినిమాలో కూడా సాయి పల్లవి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుందని, అప్పుడు కూడా బెస్ట్ యాక్టర్ గా పరిగణంలోకి తీసుకోలేదని అంటున్నారు. అయితే సాయి పల్లవి మాత్రం తన మనసుకి నచ్చే పాత్రలు చేసుకుంటూ వెళ్తోంది తప్ప అవార్డుల గురించి పెద్దగా ఆలోచిందనే మాట ఆమె సన్నిహితుల నుంచి వినిపిస్తోంది.ప్రస్తుతం సాయి పల్లవి తెలుగులో తండేల్ మూవీలో నటిస్తోంది. అలాగే హిందీలో అమీర్ ఖాన్ తనయుడికి జోడీగా ఓ సినిమా చేస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. అలాగే రణబీర్ కపూర్ లీడ్ రోల్ లో రామాయణం సిరీస్ లో సీతగా సాయి పల్లవి కన్ఫర్మ్ అయ్యింది.

# విశ్వంభర.. ఓ లీక్ ఇచ్చిన తెలుగమ్మాయి



మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ విశ్వంభర. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్ తో యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ మూవీ ఉండబోతోందని తెలుస్తోంది. 2025 సంక్రాంతికి ఈ చిత్రాన్ని థియేటర్స్ లోకి తీసుకొని రావాలని ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే మూవీ వర్క్ జరుగుతోంది.ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా త్రిష, ఆషికా రంగనాథ్ నటిస్తున్నారు. వారి పాత్రలు మూవీలో చాలా కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. జగదేకవీరుడు అతిలోక సుందరి తరహాలో ఈ మూవీ ఉంటుందనే ప్రచారం నడుస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో తెలుగమ్మాయి రమ్య పసుపులేటి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ బ్యూటీ నటించిన మారుతీనగరం సుబ్రహ్మణ్యం మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో రమ్య పసుపులేటి పాల్గొంది.ఈ సందర్భంగా విశ్వంభర మూవీ గురించి ఇంటరెస్టింగ్ విషయాన్ని లీక్ చేసింది. విశ్వంభర సినిమాలో తాను మెగాస్టార్ చిరంజీవి చెల్లెలుగా నటిస్తున్నానని క్లారిటీ ఇచ్చింది. నిజానికి సినిమాలలో హీరోయిన్స్ పాత్రలు తప్ప చెల్లెలు రోల్స్ చేయకూడదని అనుకున్నాను. కానీ మెగాస్టార్ చిరంజీవి సినిమా అనేసరికి ఇక ఛాన్స్ వదులుకోవాలని అనుకోలేదు. అందుకే ఒప్పుకున్నాను.కథలో నా పాత్రకి మంచి ప్రాధాన్యత ఉంటుంది. మరికొందరు హీరోయిన్స్ కూడా ఈ సినిమాలో చిరంజీవి సిస్టర్స్ పాత్రలలో నటిస్తున్నారు అని రమ్య పసుపులేటి క్లారిటీ ఇచ్చింది. దీంతో మూవీలో సిస్టర్ సెంటిమెంట్ కూడా ఉండబోతోందనే విషయం రివీల్ అయ్యింది. సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్ కి సిస్టర్ సెంటిమెంట్ తోడైతే కచ్చితంగా కొత్తగా ఉంటుందనే మాట ఇప్పుడు వినిపిస్తోంది.ఏది ఏమైనా మెగాస్టార్ సెకండ్ ఇన్నింగ్ లో కంప్లీట్ డిఫరెంట్ కాన్సెప్ట్ తో చేస్తోన్న సినిమా కావడంతో విశ్వంభరపైన భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. ఈ సినిమా హిట్ అయితే చిరంజీవికి పాన్ ఇండియా లెవల్ లో మార్కెట్ క్రియేట్ అవుతుంది. బింబిసారతో మొదటి ప్రయత్నంలోనే దర్శకుడిగా బ్లాక్ బస్టర్ అందుకున్న వశిష్ట మల్లిడి ద్వితీయ విఘ్నాన్ని అధికమించి మెగాస్టార్ కి బ్లాక్ బస్టర్ ఇస్తాడా అనేది చూడాలి.

# రెజీనా 'ఉత్సవం'.. రంగంలోకి మైత్రి, హొంబలే



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా హీరోహీరోయిన్లుగా ఉత్సవం మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. నాటక రంగం, కళాకారుల గొప్పతనాన్ని చాటి చెప్పేలా రూపొందుతున్న ఈ సినిమాకు అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్ బిల్ పిక్చర్స్ బ్యానర్ పై సురేష్ పాటిల్ ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామాగా నిర్మిస్తున్నారు. పలువురు టాలీవుడ్ ప్రముఖ నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రిలీజ్ కు రెడీగా ఉంది.ఇది వరకే మేకర్స్ విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్, సాంగ్స్, టీజర్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. మూవీపై ఆడియన్స్ లో పాజిటివ్ బజ్ క్రియేట్ చేశాయి. లవ్, ఎమోషన్స్, వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. అయితే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ఇటీవల అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 13వ తేదీన థియేటర్లలో సందడి చేయనుంది ఉత్సవం మూవీ.అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్సవం చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ %డ% పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ ఎల్ పీ గ్రాండ్ గా విడుదల చేయనుంది. కర్ణాటకలో ఫేమస్ హొంబలే ఫిల్మ్స్ రిలీజ్ చేయనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. మైత్రీ, హొంబలే సంస్థలు ఉత్సవం మూవీని విడుదల చేయడం సినిమాకు బిగ్ ప్లస్ పాయింట్ అనే చెప్పాలి. పెద్ద ఎత్తున థియేటర్లు లభిస్తాయి.రెండు టాప్ సంస్థలు రిలీజ్ చేస్తుండడంతో తెలుగు, కన్నడ ఆడియన్స్ దృష్టి ఉత్సవం సినిమా వైపు మళ్లుతుంది. మూవీకి కాస్త పాజిటివ్ టాక్ వస్తే చాలు.. బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇక సినిమా విషయానికొస్తే.. ది షో మస్ట్ గో ఆన్ అనే క్యాప్షన్ మొదటి నుంచి కూడా మూవీపై ఆసక్తి రేపుతోంది. 'కళాకారుడు చనిపోవచ్చు కానీ కల చనిపోకూడదు' అంటూ ప్రకాష్ రాజ్ టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ లో చెప్పిన డైలాగ్.. మంచి హైప్ క్రియేట్ చేసింది. వివిధ డైలాగ్స్ బట్టి చూస్తుంటే.. సినిమా చాలా ఎమోషనల్ గా ఉంటుందని అర్థమవుతుంది.ఉత్సవం చిత్రానికి స్టార్ టెక్నీషియన్ రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. సీనియర్ యాక్టర్స్ ఎల్బీ శ్రీరామ్ ప్రకాష్ రాజ్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, నాజర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలీ, రచ్చ రవి, రఘుబాబు, ప్రియదర్శి తదితరులు కూడా ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో చూడాలి.

# ప్రభాస్.. లక్కీ ఛాన్స్ కొట్టేసిన కొత్తమ్మాయి



ప్రభాస్ అభిమానులకు పండగ లాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. ఆయన తాజా సినిమా 'హను రాఘవపూడి' దర్శకత్వంలో రూపొందుతున్న ప్రాజెక్టు 'మైత్రీ మూవీ మేకర్స్' బ్యానర్ పై అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి, అయితే తాజాగా మరొక ఆసక్తికర విషయమేమిటంటే ఈ సినిమాలో కథానాయికగా కొత్త హీరోయిన్ ఇమాన్ ఇస్మైల్ జోడి కట్టబోతోంది.ఇమాన్ ఇస్మైల్ ఈ చిత్రంతో తెలుగు సినిమా పరిశ్రమలో అడుగుపెట్టబోతోంది. ప్రభాస్ లాంటి స్టార్ హీరో సరసన తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించడం ఒక గొప్ప అవకాశం. ఈరోజు చిత్ర లాంచ్ వేడుకలో ఆమె పాల్గొనగా, ఆమె పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆమె అందం, ప్రత్యేకత సినిమాకు ఒక ఆకర్షణగా మారుతుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.హను రాఘవపూడి, తన సినిమాలో హీరోయిన్లను ఎంత అందంగా, ప్రత్యేకంగా చూపిస్తారో అందరికీ తెలిసిందే. ఈ ప్రాజెక్టులో కూడా ఇమాన్ ఇస్మైల్ పాత్రకు హను ఎలాంటి ప్రత్యేకత ఇస్తారో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగానే ఇమాన్ ఇస్మైల్ పేరు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రెండ్ అవుతోంది, ఇది ఆమె కెరీర్ కి మంచి ఆరంభం అనే చెప్పాలి.ఈ చిత్రం 1940ల నాటి నేపథ్యంతో ఒక సైనికుడి కథను ఆధారంగా తీసుకుని రూపొందించబడుతోంది. అన్యాయాలకు ప్రతిగా యుద్ధం ద్వారా మాత్రమే సమాధానం దొరుకుతుందని నమ్మే ఒక సామాజిక వర్గం నుంచి ప్రభాస్ పోషిస్తున్న పాత్ర అవతరించనుంది. ఇది పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రంగా, ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.సినిమాలో ప్రభాస్ సరసన ఇమాన్ ఇస్మైల్ నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటులు మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి విషాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. హనురాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఒక పీరియడ్ డ్రామాగా ఉండబోతోంది.ప్రభాస్ అభిమానులు ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇమాన్ ఇస్మైల్ లాంటి కొత్త అమ్మాయి ప్రభాస్ కు జోడిగా సెలెక్ట్ కావడం కొత్తగా ఉంటుంది అని చెప్పవచ్చు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా షూటింగ్ మరికొన్ని రోజుల్లో స్టార్ట్ కానుంది. ఇక సినిమాను వచ్చే ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశం ఉంది.

# ఆ ఫాస్ట్‌బౌలర్ జట్టులో ఉంటాడో లేదో గ్యారంటీ లేదు: జై షా



సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌కు ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఎంపిక చేయొద్దని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.బంగ్లాతో సిరీస్ తర్వాత టీమ్ఇండియా మరిన్ని టెస్టులు మ్యాచ్‌లు ఆడనుంది. దీంతో బుమ్రాకు విశ్రాంతినివ్వాలని భావిస్తున్నారు. దీంతో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్(%మీఖఝఅఎ ్ఖఝఖజ%)ను ఎంపిక చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జై షాని అడగ్గా.. మయాంక్ యాదవ్ జట్టులో ఉంటాడో లేదో గ్యారంటీ లేదని సమాధానమిచ్చాడు. "మయాంక్ యాదవ్ జట్టులో ఉంటాడో లేదో గ్యారంటీ లేదు. కాబట్టి ఎలాంటి సమాధానం చెప్పలేను. కానీ, అతను మంచి ఫాస్ట్ బౌలర్. మేము మయాంక్‌ను పర్యవేక్షిస్తున్నాం. అతను ప్రస్తుతం ఎన్‌సీఏలో ఉన్నాడు" అని జై షా వివరించారు.మయాంక్ యాదవ్ ఐపీఎల్‌లో ఆడింది నాలుగు మ్యాచ్‌లే అయినా సంచలనం సృష్టించాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుపు వేగంతో బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. నిలకడగా 150o కి.మీ వేగంతో బంతులేస్తూ స్టార్ క్రికెటర్లనే ఆశ్చర్యపరిచాడు. లఖ్‌నవూ తరపున ఆడిన ఈ కుర్రాడు బెంగళూరుపై 156.7 కి.మీ వేగంతో బంతిని విసిరాడు. 2024 సీజన్‌లో ఇదే అత్యంత వేగవంతమైన బాల్ కావడం విశేషం. పంజాబ్‌పైనా 155.8 కి.మీ స్పీడ్‌తో బంతిని వేశాడు.మొత్తం నాలుగు మ్యాచ్‌ల్లో 6.99 ఎకానమీతో ఏడు వికెట్లు పడగొట్టాడు. తర్వాత గాయం కారణంగా ఐపీఎల్ నుంచి అర్ధంతరంగా వైదొలిగాడు. ప్రస్తుతం మయాంక్ యాదవ్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉంటూ భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నాడు.

# ఆ నేరస్థుడికి శిక్ష ఎలా ఉండాలంటే..: కోల్‌కతా హత్యాచార ఘటనపై గంగూలీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనను ఖండిస్తూ ఇటీవల బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలు కొంత విమర్శలకు దారితీశాయి.దీంతో తాజాగా వివరణ ఇచ్చాడు. ఆ హత్యాచార ఘటనను మరోసారి తీవ్రంగా ఖండించిన ఈ మాజీ క్రికెటర్.. నేరస్థుడికి కఠిన శిక్ష పడాలని కోరాడు.ఆగస్టు 9న ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో ఈ దారుణ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై గతవారం ఓ కార్యక్రమంలో స్పందించిన గంగూలీ.. "ఇది చాలా దురదృష్టకర ఘటన. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళల భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం అవసరం. అయితే కేవలం ఒక్క ఘటనతో రాష్ట్రంపై మనం ఓ అభిప్రాయానికి రాకూడదు" అని వ్యాఖ్యానించాడు. అతడి స్పందనపై కొంతమంది ప్రముఖులతో పాటు నెటిజన్లు పెదవివిరిచారు.ఈ క్రమంలోనే శనివారం మీడియాతో మట్లాడిన గంగూలీ (%ాశీబతీఖజ +ఖఅస్త్రబశ్రీఎ%).. హత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపాడు. "గతవారం నేను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. మరికొందరు వక్రీకరించారు. ఏదేమైనా జరిగిన ఘటన దారుణమైనది. దీనిపై సీబీఐ, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే నేరస్థుడెవరో తెలిపోతుందని ఆశిస్తున్నా. అతడికి విధించే శిక్ష అత్యంత కఠినంగా ఉండాలి. అదెలా ఉండాలంటే.. భవిష్యత్తులో ఇంకెవరైనా ఇలాంటి దారుణానికి పాల్పడే సాహసం చేయకూడదు. శిక్ష చాలా తీవ్రంగా ఉండాలి" అని గంగూలీ అభిప్రాయం వ్యక్తం చేశాడు.ఈ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రం దీనిపై స్పందించింది. వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కోరింది. వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com